ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 26 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 40 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రెవెన్యూ మంత్రి పేరిట వసూళ్లు.. ఇద్దరి అరెస్ట్



# ఆ మూడు రంగాలకు.. రాష్ట్రం అనుకూలం

**లైఫ్ సైన్సెస్, టూరిజం, ఐటీలో పెట్టుబడులు పెట్టండి..**
**సులభంగా అనుమతులు ఇస్తాం**
**విదేశీ ప్రతినిధులకు డిప్యూటీ సీఎం భట్టి పిలుపు**
**అట్టహాసంగా 'భారత్ సదస్సు-2025' ప్రారంభం**
**100కుపైగా దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు**
**నేడు రాహుల్ రాక?.. ప్లీనరీని నిర్వహించే అవకాశం**



**హైదరాబాద్, ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్):**
తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి లైఫ్ సైన్సెస్, టూరిజం, ఐటీ వంటి రంగాలు ఎంతో అనుకూలమని, విదేశీ ప్రతినిధులు తమ దేశాలు, సంస్థల ద్వారా తెలంగాణలో పెట్టుబడులు పెట్టించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. పెట్టుబడులకు ముందుకొచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని.. అన్ని రకాల అనుమతులు సులభంగా అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. 'భారత్ సదస్సు-2025'లో భాగంగా విదేశీ ప్రతినిధులకు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, యువజన, పర్యావరణ న్యాయం, ప్రపంచ శాంతి, రాష్ట్రంలోకి పెట్టుబడుల ఆహ్వానం, అహింస అంశాలు ఇతివృత్తంగా కాంగ్రెస్ సర్కారు చేపట్టిన రెండు రోజుల 'భారత్ సదస్సు-2025' శుక్రవారం ప్రారంభమైంది. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లోని నోవాటెల్ హొటల్‌లో జరుగుతున్న ఈ సదస్సుకు 100కుపైగా దేశాల నుంచి 300 మందికిపైగా ప్రతినిధులు దీనికి తరలివచ్చారు. వివిధ దేశాలకు చెందిన మాజీ మంత్రులు, ఎంపీలు, సెనేటర్లు, ప్రగతిశీల రాజకీయ పార్టీల అధ్యక్షులు, నేతలు, వివిధ అంశాల నిపుణులు ఇందులో ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం శుక్రవారం నాలుగు చర్చాగోష్ఠులు (ప్యానెల్ డిస్కషన్స్), ప్లీనరీ జరగాలి. కానీ కీలక నేతలు రాహుల్‌గాంధీ, ఖర్గే రాకపోవడంతో ప్లీనరీ వాయిదా పడింది. 'లింగ సమానత్వం – ఫెమినిస్ట్ ఫ్యూచర్'.. 'నిజాలు వర్సెస్ కల్పితాలు: తప్పుడు సమాచారాన్ని నిరోధించడం'.. 'యువత –రేపటి రాజకీయాలు'.. 'షేపింగ్ న్యూ మల్టీల్యాటెరిలిజం (బహుళ సంఖ్యలో దేశాల మధ్య ఒడంబడికలు)'పై చర్చాగోష్ఠులు జరిగాయి. సదస్సులో కాంగ్రెస్ జాతీయ నేతలు దిగ్విజయ్‌సింగ్, సల్మాన్ ఖుర్షీద్, గురుదీప్ సింగ్

## అవును ఉగ్రవాదాన్ని పెంచి పోషించాం

**అమెరికా, బ్రిటన్ కోసమే ఈ చెత్తపనులు**
**పొరపాటు గ్రహించాం.. అనుభవిస్తున్నాం**
**పాక్ రక్షణ మంత్రి ఖవాజా సంచలన వ్యాఖ్యలు**



ఉగ్రవాదం విషయంలో దాయాది దేశం తన ముసుగు తానే తొలగించుకుంది. 'అవును.. ఉగ్రవాదులకు మా గడ్డపై శిక్షణ, నిధులు అందిస్తున్నాం' అంటూ పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా అసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పశ్చిమదేశాల కోసం ముప్ఫై ఏళ్లుగా ఈ చెత్త పనులు తాము చేస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. 'స్కై న్యూస్.ఇన్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో.. పాక్ నిజ స్వరూపాన్ని ఆయన బయటపెట్టేశారు. ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడటానికే ఇదంతా చేశామనే అర్థం వచ్చేలా ఆయన మాట్లాడారు. "నిజమే, మేం ఈ చెత్త పనులను

## మీరు నీళ్లు ఆపేస్తే మేము మీ ఊపిరి ఆపేస్తాం

**హఫీజ్ సయీద్ భారత్‌ను బెదిరిస్తున్న పాత వీడియో వైరల్**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 : పహల్గాం ఉగ్రదాడికి బదులుగా భారత్ సింధు జలాల ఒప్పందం అమలును నిలిపివేసిన నేపథ్యంలో పాకిస్థాన్ పరోక్ష బెదిరింపులకు దిగింది.




## ఎల్‌వోసీ వెంబడి పాక్ కాల్పులు

**తిప్పికొట్టిన భారత్**

**పీవోకేకు హమాస్ నేతలు!**

**ఏడాదిగా పలుమార్లు రాకపోకలు**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 25
మరోవైపు 2023, అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడికి, తాజాగా పహల్గాంలో ఉగ్రవాదుల మారణకాండకు పోలికలు ఉన్నాయని భారత్‌కు ఇజ్రాయెల్ రాయబారి రువెన్ అజార్ అన్నారు. రెండు ఘటనల్లోనూ సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకున్నారని పేర్కొన్నారు. ఉగ్రవాద గ్రూపుల మధ్య సమన్వయం పెరుగుతోందని, అన్ని స్థాయిల్లో సహకరించుకుంటున్నారని, ఒకరినొకరు అనుకరిస్తున్నారని హెచ్చరించారు. ఇజ్రాయెల్‌లో మ్యూజిక్ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్న వారిపై హమాస్ దాడులకు

## 'ప్రపంచ శాంతి'లో మహిళల పాత్ర పెరగాలి

**భారత్ సమ్మిట్‌లో 'జెండర్ జస్టిస్, ఫెమినిస్ట్ ఫ్యూచర్' అంశంపై చర్చాగోష్ఠిలో అభిప్రాయపడిన వక్తలు**
**ప్రభుత్వాల్లో మహిళలుంటేనే అవినీతికి కళ్లెం**
**ఆయా దేశాల బడ్జెట్లలోనూ ప్రాధాన్యం ఇవ్వాలి**
**ప్రైవేటు రంగంలోనూ ప్రోత్సాహకాలు ఉండాలి**



**హైదరాబాద్, ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్):**
ప్రపంచ శాంతిని సాధించే ప్రక్రియలో మహిళల పాత్ర పెరగాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. హెచ్ఐసీసీలోని నోవాటెల్ హొటల్‌లో శుక్రవారం 'జెండర్ జస్టిస్, ఫెమినిస్ట్ ఫ్యూచర్' అంశంపై జరిగిన చర్చా గోష్ఠి (ప్యానెల్ డిస్కషన్)లో

## హైదరాబాద్‌లో 208 మంది పాకిస్థానీయులు



## పత్తి కొనుగోళ్లలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తి చేయాలి

**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



## ఆ కేసును కొట్టేయండి

**హైకోర్టులో రేవంత్‌రెడ్డి పిటిషన్**
**విచారణకు స్వీకరించిన హైకోర్టు ధర్మాసనం**
**కొత్తగూడెం బహిరంగ సభలో నిరాధార ఆరోపణలు**
**పరువునష్టం పిటిషన్ వేసిన బీజేపీ నేత కాసం**
**ప్రజాప్రతినిధుల కోర్టులో కొనసాగుతున్న విచారణలు**
**ఆ కేసు కొట్టేయాలని హైకోర్టుకు వెళ్లిన రేవంత్‌రెడ్డి**
**పిటిషన్ విచారణను జూన్ 12కు వాయిదా వేసిన హైకోర్టు**



## ఆ మూడు రంగాలకు..
# రాష్ట్రం అనుకూలం

సప్పల్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బలరాం నాయక్, రేణుకా చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడిపై సదస్సు దిగ్భ్రాంతి

పహల్ గామ్ ఉగ్రవాద దాడిపై భారత్ సదస్సు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. సదస్సులో పాల్గొన్న ప్రతినిధులంతా దీనిపై సంయుక్త ప్రకటన విడుదల చేశారు. "ఉగ్రదాడితో దిగ్భ్రాంతి చెందాం. 26 మంది అమాయక పౌరులు మరణించారు. అనేక మంది గాయపడ్డారు. భారత ప్రజలకు మేం సంఘీభావం తెలుపుతున్నాం. ఉగ్రదాడిని ఖండిస్తున్నాం. ఇది రాజ్యాంగ విలువలపై జరిగిన ప్రత్యక్ష దాడి" అని పేర్కొన్నారు.

భారత్ సదస్సుపై పహల్‌గామ్ ప్రభావం

ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత్ సదస్సుపై పహల్‌గామ్ ఉగ్రదాడి ఘటన ప్రభావం కనిపించింది. సదస్సు ఊహించిన రీతిలో జరగలేదు. విదేశీ ప్రతినిధులు తరలివచ్చినా.. కాంగ్రెస్ నేతల్లో కాస్త నిరుత్సాహం కనిపించింది. నిజానికి కాంగ్రెస్ మూల సిద్ధాంతం, రాహుల్‌గాంధీ చెప్పే 'న్యాయ్' అంశాన్ని ఈ సదస్సు ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ప్రపంచంలో భౌగోళిక, రాజకీయ, ఆర్థికపరంగా పెను మార్పులు సంభవిస్తున్న తరుణంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, పర్యావరణ న్యాయాలపై చర్చించి.. ప్రపంచానికి ఓ సందేశాన్ని పంపాలని కాంగ్రెస్ నేతలు భావించారు. వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రగతిశీల రాజకీయ పార్టీల అధ్యక్షులు, మంత్రులు, ఎంపీలు, ప్రజాప్రతినిధులతోపాటు కాంగ్రెస్ అగ్రనేతలు పాల్గొనే ఈ సదస్సుకు మంచి ప్రచారం వస్తుందని ఆశించారు. మరోవైపు బీజేపీ, ఇతర జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు కూడా ఈ సదస్సుపై దృష్టి సారించాయి. చాలా కాలం తర్వాత కాంగ్రెస్ ఇంత పెద్ద సదస్సు నిర్వహిస్తున్న నేపథ్యంలో.. దీని ప్రభావం ఏమైనా ఉంటుందా అన్న కోణంలో చూశాయి. కానీ ఉగ్రదాడి ఘటనతో యావత్ దేశం దృష్టి అటువైపే మళ్లింది. రాహుల్, ఖర్గే రాకపోవడంతో కాంగ్రెస్ నేతల్లో కాస్త నిరుత్సాహం కనిపించింది.

నేడు సాయంత్రం ప్లీనరీ!

శనివారం ఉదయం 10.30 నుంచి 12.30 గంటలకు 'ఓవర్‌కమింగ్ పోలరైజేషన్ విత్ ప్లూరలిజం, డైవర్సిటీ, రెస్పెక్ట్' అంశంపై, 'యాక్సలరేటింగ్ క్లైమేట్ జస్టిస'పై మొదటి, రెండో చర్చా గోష్ఠులు ఉంటాయి. మధ్యాహ్నం 1.30 నుంచి 3 గంటల వరకు 'ఎకనామిక్ జస్టిస్ ఇన్ అన్‌సర్టేన్ టైమ్స్'పై, 'పీస్ అండ్ జస్టిస్ ఇన్ మల్టీపోలార్ వరల్డ్'పై చర్చాగోష్ఠులు ఉంటాయి. సాయంత్రం ప్లీనరీ నిర్వహిస్తారని సమాచారం. ఈ ప్లీనరీలో రాహుల్‌గాంధీ, ఖర్గే పాల్గొనే అవకాశాలున్నాయి. సదస్సు ముగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ పాల్గొంటారు.

ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యంగా...: శ్రీధర్‌బాబు

తెలంగాణ రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. భారత్ సదస్సులో దేశ విదేశాల ప్రతినిధులకు రాష్ట్ర అభివృద్ధిని, ఇక్కడ పెట్టుబడులకు అవకాశాలను వివరిస్తున్నామని చెప్పారు.

## 'ప్రపంచ శాంతి'లో
# మహిళల పాత్ర పెరగాలి

పలువురు విదేశీ ప్రతినిధులు, కేంద్ర మాజీ మంత్రులు సల్మాన్ ఖుర్షీద్, పల్లం రాజు, నారాయణ్‌పేట్ ఎమ్మెల్యే పర్ణికారెడ్డి మాట్లాడారు. స్వీడన్ విదేశాంగ శాఖ మాజీ మంత్రి ఆన్‌లిండే మాట్లాడుతూ ప్రపంచశాంతిని సాధించే ప్రక్రియలో మహిళల పాత్ర పెంచాలని సూచించారు. ఐరాస నిర్వహించే ప్రపంచ శాంతి చర్చల్లో మహిళల పాత్ర ఉండడం లేదన్నారు. మహిళలు పాల్గొనడం వల్ల ప్రపంచ శాంతి పరిఢవిల్లే అవకాశం ఉంటుందన్నారు. మంగోలియా ఎంపీ, ఆర్థికవేత్త ఉండ్రామ్ చిన్‌బాట్ మాట్లాడుతూ మహిళలు, పురుషుల సంఖ్య ఆధారంగా దేశాల బడ్జెట్‌ను రూపొందించాలని అభిప్రాయపడ్డారు. అందులో మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యమివ్వాలన్నారు. తమ పార్లమెంటులో 25శాతం మంది మహిళా ఎంపీలేనని తెలిపారు. గృహ హింస, లైంగిక వేధింపుల విషయంలో కఠిన చట్టాలను అమలు చేస్తున్నామని వివరించారు.

సల్మాన్ ఖుర్షీద్ మాట్లాడుతూ ఒకప్పుడు టీచర్ వృత్తికే పరిమితమైన మహిళలు ఇప్పుడు భారత వైమానిక దళంలో యుద్ధ విమానాల పైలట్లుగా రాణిస్తున్నారని తెలిపారు. ప్రైవేటు రంగంలోనూ మహిళలకు ప్రోత్సాహకాలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పల్లంరాజు మాట్లాడుతూ రాజీవ్ హయాంలో స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించారని, ఇది గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాస్వామికీకరణకు దారి తీసిందన్నారు. నారాయణ్‌పేట్ ఎమ్మెల్యే పర్ణికారెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారతను సాధించాలంటే సమాజ ఆమోదం ఉండాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే ప్రయత్నంలో ఉందని, తన నియోజకవర్గంలో మహిళల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేయించానని తెలిపారు. జెండర్ జస్టిస‌ను సాధించాలంటే సమ్మిళిత విధానాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని అభిప్రాయపడ్డారు. అర్జెంటీనా సోషలిస్ట్ పార్టీ నాయకురాలు మోనికా హైదీ ఫీన్ మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలను నిరోధించడానికి తమ దేశంలో కఠిన చట్టాలను రూపొందించి అమలు చేస్తున్నామన్నారు.

# 'తెలంగాణ రైజింగ్'.. : భట్టి

రాష్ట్రంలోకి పెట్టుబడులను ఆహ్వానించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విదేశీ ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 'తెలంగాణ రైజింగ్' నినాదంతో రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వెల్లడించారు. యంగ్ ఇండియా సమీకృత గురుకుల విద్యాలయాలు, స్కిల్స్ యూనివర్సిటీ, హరిత ఇంధన పాలసీ ద్వారా 2035 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి, రీజనల్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు మధ్య ఏర్పాటు చేస్తున్న క్లస్టర్లు, ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, నాలెడ్జ్ ఐటీ హబ్, ఇందిరా గిరి జల వికాసం, రాజీవ్ యువ వికాసం తదితర అంశాలను వివరించారు. అభివృద్ధి విషయంలో దేశానికే రోల్ మోడల్‌గా నిలవబోతున్నామని చెప్పారు. దావోస్, జపాన్‌లలో సీఎం రేవంత్ పర్యటించి వేల కోట్ల విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడుల కోసం లైఫ్ సైన్సెస్, టూరిజం, ఐటీ వంటి రంగాలు అనుకూలంగా ఉన్నాయని వివరించారు. విదేశీ ప్రతినిధులు తమ దేశాలు, సంస్థల ద్వారా తెలంగాణలో పెట్టుబడులు పెట్టించాలని కోరారు. వారికి ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని రకాల అనుమతులను సులభంగా అందిస్తామని తెలిపారు.

ఈ సదస్సు చరిత్రలో నిలిచిపోతుంది..

కాంగ్రెస్ మూల సిద్ధాంతాలైన సత్యం, అహింస, సామాజిక న్యాయం ఆధారంగా ప్రపంచ దేశాలకు దిశానిర్దేశం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం భారత్ సదస్సును నిర్వహిస్తోందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తొలిరోజు కార్యక్రమాలు ముగిశాక ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సదస్సు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును ప్రపంచ దేశాలకు చాటి చెప్పామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధిని మేళవించి కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలను ఏ విధంగా ముందుకు తీసుకుపోతున్నామో వివరించామని చెప్పారు.

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రతినిధులు సంతోషాన్ని వ్యక్తం చేశారని భట్టి పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత సల్మాన్ ఖుర్షీద్ మాట్లాడుతూ.. 'రైజింగ్ తెలంగాణ..' ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సామాజిక న్యాయం అమలు దిశగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

విచారణ చేపట్టిన పోలీసులు.. నాగోలులో నివాసం ఉంటున్న వారిద్దరినీ అరెస్టు చేశారు. తన వ్యక్తిగత సహాయకులమనే పేరుతో ఎవరైనా ఫోన్ చేసినా, చిన్న అనుమానం తలెత్తినా సచివాలయంలోని తన కార్యాలయ నంబర్లకు(040-234541072, 040-23451073) ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రిపొంగులేటి సూచించారు. తన పేరును వాడుకొని అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మానుకోటలో ఏసీబీ దాడులు

### సస్పెండైన డీటీవో ఇంట్లో సోదాలు
### కోట్ల విలువైన ఆస్తుల పత్రాలు స్వాధీనం

మహబూబాబాద్, ఏప్రిల్ 25 : మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ రవాణాశాఖ అధికారి(డీటీవో)గా పని చేస్తూ.. గతంలో సస్పెండైన మహ్మద్ గౌస్‌పాషా నివాసంతో పాటు ఆయన బంధువులు, కుటుంబసభ్యుల ఇళ్లలో శుక్రవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ వివరాలను ఖమ్మం ఏసీబీ డీఎస్పీ రమేష్ విలేకరులకు వివరించారు. 2017ఏప్రిల్‌లో భద్రాది కొత్తగూడెం ఎంవీఐగా విధులు నిర్వహిస్తున్న సమయంలో గౌస్‌పాషాపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో ఏసీబీ అధికారులు దాడులు చేసి, ఆయనను అరెస్టు చేశారు. 2024 మే, ఆగస్టు నెలల్లో మహబూబాబాద్ ఎంవీఐగా, ఇన్‌చార్జ్ డీటీవోగా పనిచేస్తున్న సమయంలో మరోమారు ఏసీబీ దాడులు నిర్వహించారు. అప్పుడు ఆయన కారు డ్రైవర్ వద్ద నగదు లభించడంతో గౌస్‌పాషాను అరెస్టు చేశారు. తాజాగా ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఫిర్యాదు రావడంతో శుక్రవారం మహబూబాబాద్‌లో ఆయన అద్దెకుంటున్న ఇంటితో పాటు కరీంనగర్, హైదరాబాద్‌లలోని గౌస్‌పాషా కుమారుడు, కుమార్తె, బంధువులు, స్నేహితుల ఇళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది బృందాలు



ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. సుమారు రూ.26.85 లక్షల విలువ చేసే రెండు ఇళ్లు, రూ.2.28 కోట్ల విలువ ఉండే 25 ఓపెన్ పాట్లు, రూ.55.98 లక్షల విలువైన 10.36 ఎకరాల వ్యవసాయ భూములు, రూ.32.90 లక్షల విలువ ఉండే కారు, రెండు ద్విచక్రవాహనాలు, రూ.7.03 లక్షల విలువైన గృహోపకరణాలను గుర్తించారు. ఆ పత్రాలను స్వాధీనం చేసుకుని గౌస్‌పాషాను అరెస్టు చేశారు.

# ఎన్‌డీఎస్‌ఏ నివేదికతో ప్రజల ముందు దోషిగా బీఆర్‌ఎస్!

**రాష్ట్ర రైతులకు ఆ పార్టీ క్షమాపణ చెప్పాలి**
**ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు**
**నిరుపయోగమని ఎన్‌డీఎస్‌ఏ తేల్చింది**
**నిర్మాణంలో లోపాలకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు: మంత్రి ఉత్తమ్**

హైదరాబాద్, ఏప్రిల్ 25 : కాళేశ్వరం లోపాల విషయంలో ఎన్‌డీఎసఏ నివేదిక బీఆర్‌ఎసను ప్రజల ముందు దోషిగా నిలబెట్టిందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు నిరుపయోగమని నివేదిక తేల్చిందని చెప్పారు. వాటిని కట్టించిన బీఆర్‌ఎస్ నేతలు తమ గొప్పతనంగా చెప్పుకోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. వాళ్లు తెలంగాణ రైతాంగానికి క్షమాపణలు చెప్పాలని అన్నారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని బీఆర్‌ఎస్ చేపట్టిందని, నిర్మాణం ఆ పార్టీ అధికారంలో ఉండగానే జరిగిందని, బ్యారేజీలు కుంగింది కూడా ఆ పార్టీ అధికారంలో ఉండగానే అని గుర్తుచేశారు. ఎన్‌డీఎసఏ నివేదికపై శుక్రవారం ఆయన స్పందించారు. రూ.లక్ష కోట్లను అధిక వడ్డీకి అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని బీఆర్‌ఎస్ అధోగతి పాలు చేసిందన్నారు. ఎన్‌డీఎసఏ నివేదికపై సమగ్ర అధ్యయనం చేసి, మంత్రివర్గ సమావేశంలో చర్చించి, నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రాజెక్టును నాటి అధికార పార్టీ నేతల జేబులు నింపుకోవడానికే వినియోగించుకున్నారని మండిపడ్డారు. నిర్మాణంలో లోపాలను గుర్తించి, బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మూడు బ్యారేజీలు నిరుపయోగంగా మారినా రాష్ట్రంలో ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.



# ఎల్‌వోసీ వెంబడి పాక్ కాల్పులు

తెగబడినట్లుగానే.. పహల్గాంలో అమాయక పర్యాటకులకు ఉగ్రవాదులు దాడి చేశారన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో ఇటీవల హమాస్ నేతలు పర్యటించారని, అక్కడ జైషే మహ్మద్ ఉగ్రవాదులు తదితరులను కలిసినట్లు తెలిసిందని తెలిపారు. ఆ తర్వాతనే జరిగిన పహల్గాం దాడి అనుమానాలకు తావిస్తోందన్నారు. పహల్గాం ఉగ్రదాడి బాధ్యులైన వారిని వేటాడుతామని ప్రధాని మోదీ చేసిన ప్రకటనతో పాటు భారత్ తీసుకున్న 1960 నాటి సింధూ జలాల ఒప్పందం రద్దు తదితర చర్యలను ప్రశంసించారు.

## మీరు నీళ్లు ఆపేస్తే మేము
# మీ ఊపిరి ఆపేస్తాం

2008 ముంబై ఉగ్రదాడి సూత్రధారి, లష్కరే తాయిబా చీఫ్ హాఫీజ్ సయీద్.. సింధు జలాల అంశంలో భారతదేశాన్ని, ప్రధాని మోదీనీ తీవ్రంగా హెచ్చరిస్తున్న ఓ పాత వీడియోను బయటకు తీసింది. "మీరు పాకిస్థాన్‌కు నీళ్లు ఆపేస్తే, మేము మీ ఊపిరి ఆపేస్తాం. నదుల్లో రక్తం పారుతుంది" అంటూ హాఫీజ్ సయీద్ ఓ బహిరంగ సభలో భారత్‌ను హెచ్చరించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేసింది.

## హైదరాబాద్‌లో 208 మంది
# పాకిస్థానీయులు

**హైదరాబాద్, ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్):**
పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాల సీఎంలకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రత్యేకంగా ఫోన్ చేసి మాట్లాడారు. భారత్‌లో ఉన్న పాకిస్థాన్ పౌరులు వెంటనే వెళ్లిపోవాలని, పాక్ పౌరులను అనుమతించేది లేదని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ స్పష్టం చేశారు.
పాక్ దేశస్తులను గుర్తించండి..
రాష్ట్రంలో పాక్ దేశస్తులను వెంటనే గుర్తించి వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ఉన్న పాకిస్థానీయులపై పోలీసులు ఇప్పటికే ఫోకస్ పెట్టారు. అందుకు సంబంధించి వివరాలను కూడా సేకరించారు. తాజా సమాచారం ప్రకారం హైదరాబాద్ నగరంలో 208మంది పాకిస్థానీయులు ఉన్నట్లుగా తేల్చారు. మరో 48 గంటల్లో పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లిపోవాలని సూచించారు.

# ఆ కేసును కొట్టేయండి

**హైదరాబాద్, ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్):**
గత ఏడాది కొత్తగూడెం బహిరంగ సభలో నిరాధార ఆరోపణలు చేశారని రేవంత్ రెడ్డిపై బీజేపీ క్రిమినల్ పిటిషన్ దాఖలు చేసింది. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని ఆరోపించారని అందులో పేర్కొంది. దీంతో ఆ పార్టీ పరువుకు నష్టం కలిగిందని పిటిషనర్ కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. ఇప్పటికే దీనిపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. రేవంత్ ప్రసంగించిన ఆడియో, వీడియో సాక్ష్యాలను పిటిషనర్ కోర్టుకు సమర్పించారు. కాసం వెంకటేశ్వర్లు వాంగ్మూలాన్ని ప్రజాప్రతినిధుల కోర్టు నమోదు చేసింది. ఈక్రమంలో ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసును కొట్టేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

దీనిపై నేడు హైకోర్టులో విచారణ జరిగింది. రాజకీయ ప్రసంగాలకు పరువు నష్టం ఉండదని అందులో పేర్కొంటూ పలు సుప్రీంకోర్టు తీర్పులను పిటిషన్‌లో ప్రస్తావించారు. దీనిపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. తదుపరి విచారణను జూన్ 12వ తేదీకి వాయిదా వేసింది. అలాగే కోర్టు హాజరు నుంచి రేవంత్ ను మినహాయించింది..

## పత్తి కొనుగోళ్లలో అక్రమాలపై విజిలెన్స్
# విచారణ పూర్తి చేయాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్):**
పత్తి కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై చేపట్టిన విజిలెన్స్ విచారణను సత్వరమే పూర్తి చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. మార్కెట్లలో జరిగే ఎలాంటి అక్రమాలను ప్రభుత్వం ఉపేక్షించదని అన్నారు. అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అక్రమాలు ఎలా జరిగాయి? అనే అంశంపై వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులను పిలిపించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ మార్కెట్లలో విజిలెన్స్ విచారణ చేపడుతున్నారని తెలిపారు. విజిలెన్స్ ఇచ్చే విచారణ నివేదిక ఆధారంగా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## రెవెన్యూ మంత్రి పేరిట వసూళ్లు..
# ఇద్దరి అరెస్ట్

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేరు చెప్పి మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి, మచ్చ సురేష్.. కొంత కాలంగా పొంగులేటి వద్ద వ్యక్తిగత సహాయకులమని చెప్పుకొంటూ అక్రమాలకు పాల్పడుతున్నారు. తహసీల్దార్లు, ఆర్డీవోలు, పోలీసులకు ఫోన్లు చేసి బెదిరించడమే కాకుండా.. కొంతమంది వద్ద డబ్బు వసూలు చేశారు. ఈ విషయం మంత్రి దృష్టికి రాగా.. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# అవును ఉగ్రవాదాన్ని పెంచి పోషించాం

(ఉగ్రవాదులకు నిధులు, శిక్షణ) అమెరికా, బ్రిటన్ సహా పశ్చిమదేశాల కోసం చేశాం" అని ఖవాజా తెలిపారు. ఇంతలోనే సర్దుకుని, ఆ పొరపాటును గ్రహించామని, దాని ఫలితాన్ని కూడా అనుభవిస్తున్నామని చెప్పారు. పహల్గాం దాడి తమ పనేనని లష్కరే తాయిబా అనుబంధ సంస్థ ద రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించుకుంది. దీనిపై వేసిన ప్రశ్నకు ఖవాజా స్పందిస్తూ.. లష్కరే తాయిబా ఇప్పుడు పాక్‌లో ఉనికిలో లేదని, రెసిస్టెన్స్ ఫ్రంట్ అనే సంస్థ పేరు వినలేదని చెప్పే ప్రయత్నం చేశారు. ఈ దాడిని పురస్కరించుకుని పాక్‌పై రక్షణ చర్యలకు భారత్ ఉపక్రమిస్తోందంటూ ఆయన ఎదురుదాడికి ప్రయత్నించారు. తమ భూభాగంలో భారత్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందంటూ నోరు పారేసుకున్నారు.

# ఇన్నాళ్లు వక్ఫ్ ఆస్తుల ఆదాయం ఎవరి జేబుల్లోకి వెళ్లిందో

**-కాంగ్రెస్-మజ్లిస్ పార్టీలు పేద ముస్లింలకు సమాధానం చెప్పాలి:**
**-బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**





**చొప్పదండి/ కరీంనగర్ ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్)**
దేశవ్యాప్తంగా మెట్రో నగరాలు, రాష్ట్ర రాజధానులు సహా వక్ఫ్ బోర్డుకు ఉన్న 39 లక్షల ఎకరాల విలువైన భూముల నుంచి ఎకరానికి సగటున కేవలం రూ.500 ఆదాయం మాత్రమే రావడం అనేది తీవ్రమైన అవినీతికి నిదర్శనమని వేలకోట్ల ఆదాయం రావలసిన వక్ఫ్ ఆదాయం 160 కోట్లకు ఎందుకు పరిమిత మైందో కాంగ్రెస్ మజ్లిస్ పార్టీలు నిర్వహిస్తున్న వక్ఫ్ బిల్లు వ్యతిరేక ర్యాలీలలో పేద ముస్లింలకు వివరించాలనిబీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.మల్యాల పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో బీజేపీ మల్యాల మండల శాఖ అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు కన్వీనర్‌గా ఏర్పాటు చేసిన వక్ఫ్ సవరణ చట్టంపై నిర్వహించిన మండల స్థాయి కార్యశాలలో ఆయన మాట్లాడారు.వక్ఫ్ బోర్డుల్లో జరుగుతున్న అవినీతి బహిరంగంగా కనిపిస్తున్నదని ఆదిలాబాద్, ఆసిఫాబాద్ వంటి అటవీ ప్రాంతాల్లో వ్యవసాయ భూముల కే ఎకరానికి సగటున రూ.30,000 లకౌలు వస్తుంటే, ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ లాంటి నగరాల్లో ఉన్న వక్ఫ్ భూములపై కేవలం రూ.500 మాత్రమే ఆదాయం చూపించడాన్ని ఆయన ఘాటుగా విమర్శించారు.చార్మినార్ పరిసరాల్లో వక్ఫ్ బోర్డుకు చెందిన వందలాది షాపుల నుంచీ లక్షల రూపాయల రెంట్లు రావాల్సిన పరిస్థితిలో, వాస్తవానికి వసూలు చేస్తున్న మొత్తం కేవలం రూ.1000-2000 మాత్రమేనని ఆయన తెలిపారు. ఈ విధంగా కోట్లాది రూపాయల ఆదాయాన్ని గత 70 ఏళ్లుగా కాంగ్రెస్, మజ్లిస్ నేతలు ముస్లిం జమీందారీ కుటుంబాల మద్దతుతో దోచుకున్నారన్న ఆరోపణలు చేశారు.2006లో అప్పటి ప్రధాని డా. మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో జస్టిస్ రాజేందర్ సచార్ కమిటీ నివేదిక ఆధారంగా వక్ఫ్ బోర్డులలో పారదర్శకత, జవాబుదారీ తనం అవసరమని, అన్ని వర్గాలకు వక్ఫ్ బోర్డులలో చోటు ఇవ్వాలని, ముతావల్లీలకు స్పష్టమైన బాధ్యతలు నిర్దేశిస్తూ వక్ఫ్ సవరణ చట్టం-2025 రూపొందించబడిందని ఆయన వివరించారు.వక్ఫ్ బోర్డుల్లో అన్య మతస్తులకు చోటు కల్పించడం హిందూ, సిక్కు, జైన, బౌద్ధ, పార్సీ సముదాయాల ఆస్తులు కూడా వక్ఫ్ పరిధిలోకి రావడం వలననేనని, అన్య మతస్థుల లావాదేవీలు లేకపోతే వక్ఫ్ బోర్డు లలో ఆయా మెంబర్ల అవసరం వచ్చేది కాదన్నారు.ఈద్గా, మసీదు, దర్గా కమిటీలపై ప్రభుత్వ జోక్యం ఉండదని, పాత వక్ఫ్ చట్టాన్ని అడ్డుపెట్టుకుని వక్ఫ్ ఆస్తులు ఆక్రమించిన కాంగ్రెస్, మజ్లిస్ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని సింగిరెడ్డి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో. పొన్నం సాయి కుమార్ గౌడ్. సాయి కిరణ్. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. నులుగొండ సురేష్.కిల్లేటి రమేష్.కొడిదిల రాజయ్య. గడ్డం నడిపి మల్లేశం. రమ. కోన శ్రీనివాస్. పిల్లి రాజశేఖర్. మల్లేశం యాదవ్. గుండేటి గంగారం. %=%.కిషన్. నీలం రవి. తిరుపతి. సందీప్. మారుతి. ఆనందం. శ్రీధర్ గౌడ్. సంఘ శంకర్. గోవర్ధన్ రెడ్డి. చిన్న మల్లేశం. రాజకుమార్. అనంత రెడ్డి. జీవన్ రెడ్డి. రాజేశం. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడికి నిరసనగ వీఎచ్.పీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో సంఘీభావం



**చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 25(అక్షరం న్యూస్)**
జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం ప్రాంతంలో హిందువులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద విశ్వహిందూ పరిషత్ చొప్పదండి శాఖ ఆధ్వర్యంలో ఉగ్ర దాడిలో మరణించిన వారికి క్రొవత్తుల నివాళులు అర్పించారు. అనంతరం ఉగ్రవాద దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు పడకంటి క్రిష్ణ మాట్లాడుతూ భారతదేశ అంతర్గత భద్రతను దెబ్బ తీసే విధంగా ఉగ్రవాదులు హిందువులను గుర్తించి కాల్చి చంపడం హేయమైనదని దీనికి ప్రతిఘటనగా రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అణిచివేయాలని కోరారు.ఉగ్ర దాడికి నిరసనగా శనివారం రోజున నిర్వహించే చొప్పదండి పట్టణ బంద్ లో హిందూ బంధువులు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో వి.హి.ప నాయకులు కటుకం మహేష్, కొల్లూరి ఆనందం, గుర్రం ఇంద్రసేనా రెడ్డి, యెన్నం మునిందర్, గుర్రం హన్మంతవరెడ్డి, మోలుమురి రమేష్, కొండ గంగయ్య, చల్ల కృష్ణ, చెట్ల రాంకిషన్, కోక్కుల కనకయ్య, దూస రాము, ఉడుత శంకరయ్య, చేటపెల్లి కిషన్, సిరిపురం శ్రీనివాస్, గుర్రం రాజశేఖర్ రెడ్డి, బొల్లం సాంబమూర్తి, ఒల్లాల జగన్, మహేష్, మారంపెల్లి నాగభూషణం, పొన్నాల తిరుపతి, సాయి, కుమార్, రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి...

**ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి రాజేశ్వరి**
**భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం..**
**నేలకొండపల్లి మండలం తిరుమలాపురం**
**తండా గ్రామంలో రెవెన్యూ సదస్సును తనిఖీ చేసిన నోడల్ అధికారిణి..**



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్/నేలకొండపల్లి ఏప్రిల్ 24 (అక్షరంన్యూస్)**
భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. గురువారం నేలకొండపల్లి మండలం తిరుమలాపురం తండా గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సును నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా





ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు.

పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక అయిన నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ సదస్సులో భాగంగా అధికారులు కొంగర, అమ్మగూడెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా తిరుమలాపురం తాండ గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 31, కొంగర గ్రామంలో 23, అమ్మగూడెం గ్రామ రెవెన్యూ సదస్సులో 68 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.
ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, ఆర్ఐలు రవి, మధు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిలో మరణించిన అమరులకు బీజేపి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ







**కరీంనగర్/ చిగురుమామిడి/ ఏప్రిల్ 24(అక్షరం న్యూస్)**
చిగురుమామిడి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన హిందువులందరికీ గాంధీ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు కొవ్వతులతో ర్యాలీనిర్వహించి సంఘీభావం తెలుపుతూ వారికి ఘన నివాళు లర్పించడం జరిగింది.ఉగ్రవాదులు ప్రత్యేకంగా హిందూ మతానికి చెందిన వారినే టార్గెట్ గా చేసుకుని మరి చంపడం బాధాకరమని త్వరలోనే ఉగ్రవాదులపై ప్రతీకార చర్య ఉంటుందని, వారు ఆశిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, బుధర్ధి మహేందర్, కంది శంకర్, జంగా శ్రీనివాస్ రెడ్డి, భీమర లక్ష్మణ్ ,గాందె చిరంజీవి ,పడాల శ్రీనివాస్, నక్క రాజేందర్ ,చందబోయిన నరేందర్ రెడ్డి బాలయ్య అన్న అక్షిత గుళ్ళ సంపత్ పైడిపల్లి తిరుపతి జూపాక రాకేష్ గోలి ప్రతినవ్ రెడ్డి మిదిదొడ్డి ప్రశాంత్ పొత్తరవేని ఈశ్వర్ యామ రామ్ నల్లాల కిషన్ రెడ్డి కాశిడి సందీప్ పైసా అనిల్ సందీప్ నిరంజన్ అజయ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు


## వరి దాన్యం కొనుగోలుకు స్థలం కేటాయించినందుకు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



**చొప్పదండీ /కరీంనగర్,ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డు లో రైతుల సౌకర్యార్థం ధాన్యం కుప్పలను ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు లో స్థలం వినియోగించుకోవడానికి పర్మిషన్ ఇప్పిచ్చినందుకు చొప్పదండి రైతులు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం రోజున వ్యవసాయ మార్కెట్ యార్డు లో గౌరవ చొప్పదండి నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తురి మహేష్ మాట్లాడుతూ 24 గంటలు రైతుల మేలు గురించే ఆలోచించే నాయకుడు మన ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని మన కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం లోనే రైతన్నలు ఎక్కువ ఆనందంగా స్వేచ్ఛగా జీవిస్తారు అలానే చొప్పదండి మార్కెట్ యార్డు ను కూడా చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రం లో ఉత్తమ మార్కెట్ యార్డు గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మేము ముందుకు సాగుతున్నం అని అన్నారుఇట్టి కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిలుక సంజీవ్, కొత్తపెల్లి నవీన్ కుమార్,జక్కుల అనిల్ పెరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్,చుప్ప శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.

## మృతి చెందిన పదవ తరగతి బ్యాచ్ స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్)**
లక్షెట్టిపేట మండలం దొనబండ గ్రామానికి చెందిన పరాంకుశం శారద (కాట్నపల్లి ఆడబిడ్డ) అనారోగ్యంతో మృతి చెందగా అనాథగా మారిన వారి కూతురుకి శారదతో కలిసి 10వ తరగతి వరకు కాట్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2003-04 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు 2000 రూపాయలు ఆర్థిక సహాయం చెశారు.



# స్ఫూర్తి' సేవలు ప్రశంసనీయం...

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.**
**నిరుపేద విద్యార్థి తల్లిదండ్రులకు ఉన్నత విద్యాభ్యాసం కోసం చెక్ అందిస్తున్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్)

విద్యారంగంలో 'స్ఫూర్తి ఫౌండేషన్' అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లాలోని కామేపల్లికి చెందిన పేద విద్యార్థి తేజవత్ శ్రీనివాస్, కాన్పూర్ ఐఐటి లో విద్యను అభ్యసించడానికి ప్రవేశం పొందగా, ఆర్థిక పరిస్థితి కారణంగా ఆ కోర్సు చదివే అవకాశం లేకుండా పోవడంతో, అతని తల్లిదండ్రులు ఖమ్మంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే పరిష్కృతి కార్యక్రమానికి వెళ్లి అధికారులకు తన ఆవేదన తెలిపారు. ఆవేదన విన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సదరు విద్యార్థికి ఆర్థిక సాయం విషయమై జిల్లా విద్యాశాఖ సీఎంఓ రాజశేఖర్ కు బాధ్యతను అప్పగించారు.

విద్యాశాఖ సీఎంఓ సూచన మేరకు స్ఫూర్తి ఫౌండేషన్ వారు సదరు విద్యార్థికి ఐఐటి చదువు పూర్తయ్యేంతవరకు అయ్యే మొత్తం ఖర్చును భరిస్తామని ముందుకు వచ్చారు. దీంతో స్ఫూర్తి ఫౌండేషన్ అధికార ప్రతినిధి వరక రామారావు తమ సంస్థ తరపున తొలివిడతగా రూ. 50 వేల చెక్కును శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు తమ సంస్థ చైర్మన్ శ్రీవ్యాల్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణకు అందిస్తున్న సహకారాన్ని, సేవలను లబ్ధి పొందిన విద్యార్థుల వివరాలను ఇతర సేవా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధికి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వపరంగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. నిరుపేద విద్యార్థికి సకాలంలో సాయం అందేలా కృషిచేసిన విద్యాంజలి జిల్లా నోడల్ అధికారి అయిన జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి (సీఎమ్ఓ) యలగందుల రాజశేఖర్ ను అభినందించారు.

ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, బైర్ల వెంకటేశ్వర్లు, శిరసాని ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.



# భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన

**వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**
**వైరా మండల కేంద్రంలో భూ భారతి చట్టం పై నిర్వహించిన..**
**అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే**







**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్-25 ( అక్షరంన్యూస్)**
భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన చేశామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శనివారం వైరా మండల కేంద్రంలోని కామిశెట్టి కల్యాణ మండపంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం- 2025 పై అవగాహన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఆర్డీఓ నరసింహా రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లివైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూలి రాజకీయాల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది కాదని, రైతాంగానికి భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు. భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు అప్పగించిందని, నేడు ఆ రికార్డులను భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు. గతంలో ఉన్న విఆర్ఓ వ్యవస్థ, అనుభవ దారు కాలం మళ్ళీ వస్తుందని, ఎప్పుడైనా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు కూడా తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. కార్యక్రమంలో లిఆర్డీఓ జి. నరసింహా రావులి భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ భారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం, వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యుటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల తహసీల్దార్ కే.వి. శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ సరస్వతి, వ్యవసాయ శాఖ అధికారిణి కరుణ శ్రీ, మునిసిపల్ కమీషనర్ వేణు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ లో ని పహల్గాం లో టూరిస్టుల పై ఉగ్రవాదులు దాడి దారుణం, చాలా బాధాకరమైన విషయం...షేక్ అబ్దుల్ బాసిత్.



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 25/అక్షరం న్యూస్ -**
జమ్మూ కాశ్మీర్ లో ని పహల్గాం లో టూరిస్టుల పై ఉగ్రవాదులు దాడి చేసి చంపడం దారుణం చాలా బాధాకరమైన విషయం అనిఇలాంటి దారుణానికి కులం మతం తో ఎలాంటి సంబంధం లేదని, ఇలాంటి దుర్మార్గులను కఠినం గా శిక్షించాలి అని జమాతే ఇస్లామి హింద్ రామవరం మరియు రుద్రంపూర్ శాఖ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు.చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీ లోని మస్జిద్ ఎ ఖుబా లో శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖురాన్ లో అల్లాహ్ ఒక మనిషి ప్రాణాన్ని తీయడం యావత్ మానవాళి ప్రాణం తీసినట్లు అని, ఒక మనిషి ప్రాణం కాపాడితే యావత్ మానవాళి ప్రాణం కాపాడినట్లు అని హితబోధ చేశాడు.
హింస ద్వారా పేరు ధర్మాన్ని అణుచడం అత్యంత హేయమైన చర్య అని కూడా దైవం సెలవిచ్చాడు.
"తన చేతల ద్వారా, చూపుల ద్వారా ఆలోచన ద్వారా ఎవరికైనా నష్టం కష్టం కలిగిస్తే మీరు విశ్వాసులే కాదు "ద్వేషించే వారిని ప్రేమించమని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు.
మంచి చెడు ఒకటి కాదు చెడును అతి శ్రేష్టమైన మంచి ద్వారా తొలగించు, నీ ప్రాణ శత్రువు సైతం నీ ప్రాణ స్నేహితులు అయిపోవడం మీరు గమనిస్తారు అని ఖురాన్ బోధిస్తుంది.అమాయకులను చంపమని ఇస్లాం ఏనాడూ ప్రోత్సాహించదని అన్నారు.ప్రతి మతం మంచిని మానవత్వాన్ని చాటి చెప్పుతుంది.ముక్కు పచ్చలారని నీవు వధువుతో పాటు అమాయకులైన వారిని పొట్టన పెట్టుకున్న దుర్మార్గులను కఠినం గా శిక్షించాలి.ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మేరుగైన వైద్యం అందించాలిస్వార్థ రాజకీయాలకు స్వస్తి పలికి కులమతాల మధ్య శాంతి సామరస్యం కోసం, కృషి చేయాలని ఉగ్రవాదానికి మతానికి ఎలాంటి సంబంధం ఉండదు. ఇలాంటి సంఘటనలను మానవతా వాదులందరు ఖండించాలి. అని కోరారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్, షబ్బీర్, రజాక్, సోను బాయ్, అజ్హర్, రఫీ, ఆలం, షమీం తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులది దేశ సమైక్యతను దెబ్బతీసే కుట్ర...

**టెర్రరిస్టు మూలలను సమూలంగా నిర్మూలించాలి.**
**ఉగ్రవాద అంతానికి సమైక్యంగా పోరాడుదాం..**
**'జమ్ము-కాశ్మీర్' ముమ్మాటికీ భారత్లో అంతర్భాగమే..**
**కాశ్మీర్ ప్రజలకు భారత సమాజం అండగా ఉంటుంది...**
**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సబీర్ పాషా, ఉర్దూ ఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి.**

**ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో మానవహారంతో నిరసన..మృతులకు నివాళి.**





**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 25/అక్షరం న్యూస్ - ::**
పెహల్గాంలో జరిగిన పాక్ ప్రేరేపిత ఉగ్రదాడి భారతదేశ సమగ్రత, సమైక్యతను, మత సామరస్యాన్ని దెబ్బతీసే కుట్రని, ఈ కుట్రలను సమిష్టిగా తిప్పికొట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఉర్దూ ఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, ఆళ్ల మురళి అన్నారు. పెహల్గాంలో యాత్రికులపై జరుగిన టెర్రరిస్టుల దాడికి నిరసనగా, మృతులకు నివాళులర్పిస్తూ కొత్తగూడెం ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం రైల్వే స్టేషన్ సెంటర్లో మానవహారం నిర్మించి మృతులకు నివాళులర్పించిన అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ జమ్ము-కాశ్మీర్ భారత భూభాగంలో అంతర్భాగమేనని, ఎప్పటికీ దేశం నుంచి వేరుచేయలేరన్నారు. కాశ్మీర్ సమస్యను ఆసరాగా చేసుకుని పాక్ ఉగ్రవాదులు అమాయక ప్రజలపై దాడులకు తెగబడటం దుర్మార్గమన్నారు. పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయమని అన్నారు. నాడు బ్రిటిష్ దొరలను దేశంనుంచి వెళ్లగొట్టేందుకు కులమతాలకతీతంగా పోరాటం చేశామని, నేడు ఉగ్రవాదులను తరిమేందుకు పోరాడదామని, దేశ సమైక్యతకు పాటుపడదామని పిలిపునిచ్చారు. ఉగ్రవాదానికి మతం రంగు పులిమి దేశాన్ని విచ్చిన్నం చేయాలనే వారి ఆకాంక్షను నెరవేరనివ్వబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేఏసీ ఉమర్ ఫరూక్, అబ్దుల్ రబ్, ఎండి షరీఫ్, అమీర్ ఖాద్రి, జావేద్, ఎండి అయూబ్, అన్వర్, బాబు జానీ తదితరులు పాల్గొన్నారు.

# పంట కాలువ పుడికతీత,రిటైనింగ్ వాల్ పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కాలువ అభివృద్ధికి తట్టెడు మట్టి తీయలేదు,పిరికెడు చెట్టు పికలేదు..**
**గతంలో ఈ కాలువను వైరా నుండి తాటి పుడి వరకు**
**భట్టి విక్రమార్క అభివృద్ధి చేసారు**
**40 కోట్ల రుపాయలతో తాటిపుడి నుండి**
**గన్నవరం వరకు కాలువ అభివృద్ధి..**
**ఎమ్మెల్యే కి స్వాగతం పలికిన ఇరిగేషన్ అధికారులు,తాటిపుడి రైతాంగం..**





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 /వైరా (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా లివైరా మండలం తాటిపుడి గ్రామం నుండి గన్నవరం వరకు 40 కోట్ల రుపాయలతోలి అభివృద్ధి చేయ తలపెట్టిన పంట కాలువ పుడికతీత,రిటైనింగ్ వాల్ నిర్మాణలి పనులకు ముఖ్య అతిధి గా డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ తో కలిసి హజరై కొబ్బరి కాయ కొట్టి పనులు వైరా నియోజకవర్గం శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు





# ఉగ్రవాదంపై సిపిఐ ఉవ్వెత్తున నిరసన...

**దేశ పౌరులపై హత్యాకాండ పిరికిపంద చర్య ..**
**ఉగ్రవాదాన్ని అంతం చేసే చర్యలు చేపట్టాలి..**
**టెర్రరిస్టు దాడికి కేంద్రమే బాధ్యత వహించాలి..**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**

**సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ, మానవాహారం.**





**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఏప్రిల్ 25/అక్షరం న్యూస్ -:**
జమ్మూ-కాశ్మీర్ పెహల్గామ్ పర్యాటక ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్' నుంచి బస్టాండు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద ఉగ్రదాడిని కండిస్తూ మానవాహారం నిర్మించి నినాదాలు చేశారు, మృతులకు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్బంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశపౌరులపై జరిగిపిన జరిపిన దాడి, హత్యాకాండ పిరికిపంద చర్యని, ఈ చర్యను భారత పౌరసమాజం సహించబోదన్నారు. ఉగ్రవాదానికి మతం ఉండదని, పహాల్గమ్లో హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా చంపేశారని, అత్యంత ఘోరమైన మరణహోమాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూసే దుర్మార్గుల పన్నాగాలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. వారం రోజుల క్రితమే పాకిస్థాన్ సైన్యాధికారు, ఉగ్రవాద కమాండర్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నప్పటికీ వాటిని పసిగట్టడంలో కేంద్ర బలగాలు, ప్రభుత్వం ఎందుకు ఫైఫల్యం చెందారో దేశ ప్రజలకు బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ఇంటిలిజెన్స్ సంస్థ దాడుల విషయాన్ని ముందే కేంద్రానికి , ఈ దాడికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కేంద్రప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కె సారయ్య, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు ఎస్ కె ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, పట్టణ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, గొనె మని, మాతంగి లింగయ్య, నూనావత్ గోవిందు, ఖయూమ్, జాకబ్, గుత్తుల శ్రీనివాస్, దాట్ల శ్రావణ్, రాంజీ, గొనె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ పెద్దపల్లి జిల్లా కార్యవర్గం ఎంపిక

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ పెద్దపల్లి జిల్లా ఐ ఎన్ టి యు సి కార్యవర్గాన్ని ఐ ఎన్ టి సి జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా ప్రకటించారు శుక్రవారం జ్యోతి నగర్ టౌన్షిప్ లోని ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో 24 మందితో పూర్తిస్థాయి కమిటీ వేసినామని చెప్పారు గతంలో వారం రోజుల క్రితం జిల్లా కమిటీ అధ్యక్షుడుగా భూమల చందర్ ప్రధాన కార్యదర్శిగా వంగల విజయమోహన్ ను నియమించినట్టు చెప్పారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లాలోని అన్ని ప్రాంతాలకు అవకాశం కల్పించామని పేర్కొన్నారు ఈ కమిటీలో ఉపాధ్యక్షుడిగా నీరటి శంకర్ సుల్తానాబాద్ పెద్దపల్లి నుంచి మేకల సతీష్ ఎంపికయ్యారని చెప్పారు డిప్యూటీ జనరల్ సెక్రటరీలుగా పుల్ల వెంకటేశ్వర్లు కొల్ల కనకయ్య జై సమ్మిరెడ్డి మల్లారపు కొమురయ్య అరిగెల విద్యాసాగర్ కోశాధికారిగా సంఘ సురేందర్ నియమించమని పేర్కొన్నారు జాయింట్ సెక్రటరీలుగా నయీమ్ భాష బోద్దున శ్రీనివాస్ ఎండి జమీల్ పాషా కంది రవీందర్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా గొంతు ఆనంద్ మేకల సురేష్ జిల్లా ఆంజనేయులు ఈదునూరి శంకర్ కార్యదర్శిగా జై రవి ఎండి యాకుబి రాయ మల్లు యాదవ్ బొడ్డు సాగర్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా ఎస్కే సల్మాన్ భాష కొమ్ము శ్రావణ్ ఎంపికయ్యారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు భూముల చందర్ ప్రధాన కార్యదర్శి వంగల విజయ మోహన్ తదితరులు పాల్గొన్నారు



# ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య

- ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న వ్యక్తులను దేశం నుంచి తరిమేయాలి
- సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర




శేరిలింగంపల్లి ఏప్రిల్ 25 అక్షరం ప్రతినిధి గచ్చిబౌలి దేశ సరిహద్దు జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చేసిన దాడి పిరికిపంద చర్య అని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. సగర సంఘం ఆధ్వర్యంలో గచ్చిబౌలి అంజయ్య నగర్ లో ఉగ్ర దాడులను నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తూ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ నరమేధం సృష్టిస్తున్న ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ను ప్రపంచ దేశాలు ఏకాకిని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 28 మంది పర్యాటకులను అతి దారుణంగా కాల్చి చంపి నర మేధం సృష్టించిన పాకిస్తాన్ తో భవిష్యత్తులో దౌత్య సంబంధాలను పెట్టుకోవద్దని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ ప్రభుత్వానికి భారతదేశం ఏ విధంగా కూడా సహకరించకూడదని అభిప్రాయపడ్డారు. ప్యాంట్లు విడిపించి మరీ హిందువులను గుర్తించి చంపడం అనేది ఈ దేశంలో ఉన్న హిందువులందరూ కూడా గ్రహించి ఇప్పటికైనా జాగృతం కావలసిన అవసరం ఉందని తెలియజేశారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు సహకరించే వ్యక్తులను గుర్తించి దేశం నుంచి తరిమేయాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల పై చేపట్టే ఎలాంటి కఠినమైన చర్యలకైన తమ సమాజం కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. అంజయ్య నగర్ సగర సంఘం అధ్యక్షులు చెన్నయ్య సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్ రాములు సగర, కోశాధికారి దిండి రామస్వామి సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం శెట్టి సీతారాం సగర, సగర సంఘం అంజయ్య నగర్ ప్రధాన కార్యదర్శి గడ్డపార రవీందర్ సగర, కోశాధికారి రవికుమార్ సగర, రాష్ట్ర మహిళా సంఘం కార్యనిర్వాక కార్యదర్శి చంద్రకళ సగర, అంజయ్య నగర్ మహిళా సంఘం అధ్యక్షురాలు సిహెచ్ రాధా సగర, సంఘం సీనియర్ నాయకులు గౌని మన్యంకొండ సగర, అంజయ్య నగర్ యువజన సంఘం అధ్యక్షులు కెపి వెంకటేష్ సగర, ప్రధాన కార్యదర్శి గౌని సత్యం సగర తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి ఏప్రిల్ 25 అక్షరం ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 55 మంది లబ్ధిదారులకు (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన 24,16,000/- ఇరవై నాలుగు లక్షల పదహారు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబాలకి అందచేసిన ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి ,కోనేరు ప్రసాద్, ఇబ్రహీం, మారేళ్ల శ్రీనివాస్,దాత్రి గౌడ్, చంద్రారెడ్డి ,చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి, పురెంధర్ రెడ్డి, ఎల్లం నాయుడు, తిరుపతి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పహల్గామ్ లో ఉగ్రవాదుల దుశ్చర్యకు కొవ్వొత్తుల ర్యాలీ

**ఎలమంచిలి ఉదయ్ కిరణ్**




శేరిలింగంపల్లి ఏప్రిల్ 25 అక్షరం ప్రతినిధి చందానగర్‌లో నిర్వహించిన పహల్గామ్ ఉగ్రవాద దాడిని నిరసిస్తూ జరిగిన మౌన ప్రదర్శనలో యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, అమరుల త్యాగానికి గౌరవంగా ఈ నిరసన జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపాటి జైపాల్, సీనియర్ నేతలు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

# ఊళ్లోనే పశు ఆసుపత్రి ... కానీ బక్క చిక్కిన ఆవులు మృత్యువాత పడుతున్న దూడలు

- మూగ రోదన
- సమయపాలన పాటించని పశు వైద్య సిబ్బంది



పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 25 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలోని పశు వైద్యశాల అందుబాటులో ఉండగా వైద్య సిబ్బంది పనితీరు భిన్నంగా ఉంది. గ్రామంలోని ఆవులు,దూడలు వింత వ్యాధులకు గురవుతున్నాయి. గ్రామంలోని కాదాసు గట్టయ్య, సిహెచ్ లక్ష్మయ్య, సిహెచ్ మధురయ్య, వారి దూడలు ఈ మధ్యనే చనిపోయాయి. గ్రామంలో చాలా పశువులకు వ్యాధి సోకింది. పశువులకు సకాలంలో సక్రమంగా వైద్యమందక మృత్యువాత పడుతుండడంతో పాడి రైతులు ఇబ్బంది పడుతున్నారు.

**సమయపాలన ఏది..?**

ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలకు ఉండాల్సిన పశు వైద్యాధికారులు మధ్యాహ్నం అయిందంటే చాలు..ఆసుపత్రికి తాళం వేసి వెళ్ళిపోతున్నారు. తమ పశువుల వైద్యం కోసం వచ్చి గేటు తాళం వేసి ఉండడంతో.. వెనుదిరిగి నిరాశగా ఆయా గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రాగినేడు పశువైద్య కేంద్రాల్లో పశువులకు వైద్య సేవలు అందడంలో పశువైద్యాధికారి,సిబ్బంది నిర్లక్ష్యంతో..ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సేవలు అందించలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఓ రైతు తన గేదేతో పశువుల ఆస్పత్రికి వచ్చారు. ఈ క్రమంలో గేటుకు తాళం వేసి ఉండడంతో..తిరిగి వెళ్ళిపోవాల్సి వచ్చిందని స్థానికులు తెలిపారు. పశు వైద్యశాలలో సిబ్బంది తప్ప డాక్టర్ ఉండడం లేదని...సమయపాలన పాటించకుండా పశు వైద్యాధికారులు ప్రతినిత్యం ఉదయం గంట లేటు, సాయంత్రం రెండు గంటల సమయం ముందే ఆసుపత్రి మూసి ..గేటుకు తాళం వేసి వెళుతున్నారని ఆయా గ్రామాలకు చెందిన రైతులు వాపోయారు. ఇప్పటికైనా పశు వైద్యాధికారి సమయపాలన పాటించి పశువులకు వైద్యం అందే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల రైతన్నలు కోరుతున్నారు.

# ఎండలో సైతం కొనసాగిన సమ్మె



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 25 అక్షరం న్యూస్:

జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కాంట్రాక్టు అధ్యాపకులు స్టేట్ కోఆర్డినేషన్ కమిటి పిలుపు మేరకు నిరవధిక సమ్మెను ఏడో రోజు వినూత్నంగా కొనసాగించారు. రాష్టం లోనే అత్యంత ప్రమాద స్థాయి లో ఉన్న ఎండ తీవ్రతలో సైతం సమ్మె కొనసాగించారు. ఇందులో భాగంగా ఒంటి కాలుపై నిల్చొని కాంట్రాక్టు అధ్యాపకులు నిరసన తెలిపారు. దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో గల వివిధ విశ్వవిద్యాలయాల్లో పని చేస్తున్న మాలాంటి కాంట్రాక్టు అధ్యాపకులను గతంలో రెగ్యులర్ చేయడం జరిగిందని, అంతే కాకుండా మరికొన్ని రాష్ట్రాలలో ప్రత్యేకమైన చట్టం ద్వారా రెగ్యులరైజ్ చేశారని తెలిపారు. అదే విధంగా మాకు కూడా న్యాయం జరగాలని కోరారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 25 అక్షరం న్యూస్:

రామగిరి మండలం నవాబ్ పేటకు చెందిన మల్లోజి మల్లారెడ్డి భార్యకు ఇటీవల అనారోగ్యం కారణంగా కరీంనగర్ హాస్పిటల్ లో చికిత్స పొందగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో ఆమెకు హాస్పటల్ కు సంబంధించిన ట్రీట్మెంట్ పూర్తిగా చేయించడం జరిగిందని తెలిపారు. వారి కుటుంబం కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తు ప్రస్తుతం పనులకు వెళ్లకపోవడంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఐన్టియుసి నాయకులు పరమంకుశం శ్రీనివాస చారి దృష్టికి తీసుకురాగా వారు అమ్మ ఫౌండేషన్ శ్రీజ ని సంప్రదించి శుక్రవారం మల్లారెడ్డి కుటుంబానికి బియ్యం, నిత్యవసర సరుకులు ఇప్పించడం జరిగింది. అందుకుగాను ఆ కుటుంబసభ్యులు అమ్మ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోలుమూరి శ్రీనివాస్,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గాండ్ల మోహన్, ముడత శంకర్, పాక్స్ మాజీ డైరెక్టర్ ఆసం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం డాక్టర్ అన్న ప్రసన్న కుమారి

**ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ**



పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 26 అక్షరం న్యూస్

మలేరియా నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్నా ప్రసన్నకుమారి ప్రపంచ మలేరియా దినోత్సవములో బాగంగా మలేరియా అవగాహన ర్యాలీని నిర్వహించారు ఈ ర్యాలీని డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఈ కార్యక్రమమును ప్రారంభించడం జరిగింది ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుండి అయ్యప్ప టెంపుల్ కూడలిలో మానవహారం నిర్వహించి మలేరియా రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నినాదాలు చేయడం జరిగినది ఈ సంధర్భంగా డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ 2030 వరకు మలేరియాను నిర్మూలించాలని ప్రభుత్వం లక్ష్యం కావున వివిధ ప్రభుత్వ శాఖలను మరియు ప్రజలను భాగసౌమ్యం చేస్తూ వివిధ కార్యాక్రమముల ద్వారా ప్రజలలో మలేరియా వ్యాధిని ఆరికట్టుటకు దోమల నిర్మూలనకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమమును ముందుకు తీసుకేళ్తున్నామని అన్నారు ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, గ్రామ పంచాయితి సిబ్బంది సమిష్టిగా ప్రజలు ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో డ్రైడే పాటించునట్లు చేయాలి అని అన్నారు దోమలు గుడ్లు పెట్టకుండ ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా చూడాలని నీటి పాత్రలు ట్యాంక్ లను మూసి వుంచాలి అని అన్నారు వ్యక్తిగతంగా కూడా దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పగిలిన డ్రమ్ములు కొబ్బరి చిప్పలు సీసాలు, కూలర్లలలో నీరు నిల్వ వున్న దోమలు గ్రుడ్లు పెడుతాయని కావున వాటిని తోలగించాలని అన్నారు చలితో కూడిన జ్వరము వచ్చిన యెడల దగ్గరలోనున్న ప్రభుత్వ ఆసుపత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ లలో రక్త పరీక్ష చేయించుకోవాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. శ్రీరాములు, ప్రోగ్రాం అధికారి, డాక్టర్ వి. వాణిశ్రీ ప్రోగ్రాం అధికారి, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి. కిరణ్ కుమార్, ప్రోగ్రాం అధికారి కె. ఉమామహేశ్వర్ సి.హెచ్.ఒ. కె. రమేష్, డి.పి.ఎమ్.ఒ, టి. రాజేశం, యం.పి.హెచ్.ఇ.ఒ. పి. రవీందర్ బి.అంజయ్య సబ్ యూనిట్ అధికారులు, శ్రీ సి.హెచ్. శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్షకులు, రాఘవాపూర్ మరియు రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య పర్యవేక్షకులు, యం.పి.హెచ్.ఎ ఫిమేల్, మేల్ ఆశ కార్యకర్తలు పాల్గోన్నారు

# భారాస అధినేత కేసీఆర్ సైకత శిల్పంను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత

- 25 ఏళ్ల సంబరంకు ప్రతి ఒక్కరూ రావాలని
- రవీందర్ యాదవ్ కృషిని కొనియాడిన ఎమ్మెల్సీ కవిత






శేరిలింగంపల్లి ఏప్రిల్ 25 అక్షరం ప్రతినిధి భారాస నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు సంబంధించి పూరీ తీరాన ఏర్పాటు చేసిన సైకత శిల్పాన్ని ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు. ఒడిశా రాష్టం పూరీ తీరాన ఛలో వరంగల్ సభ పేరిట శేరిలింగంపల్లికి చెందిన రవీందర్ యాదవ్ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయించారు. అధినేత కేసీఆర్ చిత్రపటంతో పాటుగా ఛలో వరంగల్, 25 ఏళ్ల ప్రస్థానంకు సంబంధించిన వివరాలను అందులో పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రతి ఒక్కరు సభకు తరలి రావాలని కోరుతూ ఏర్పాటు చేసిన సైకత శిల్పంకు సంబంధించిన వీడియోను రవీందర్ యాదవ్ ఎమ్మెల్సీ కవితను కలిసి వివరించారు. సైకత శిల్పం వీడియోను చూసి చాలా బాగుందని కితాబు ఇచ్చారు. అందుకు సంబంధించిన వీడియోను ఎమ్మెల్సీ కవిత రవీందర్ యాదవ్ తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా పూరీకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే శేరిలింగంపల్లి నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని, వారికి అన్ని దగ్గరుండి చూసుకోవాలని రవీందర్ యాదవ్ కు ఎమ్మెల్సీ కవిత సూచించారు. ఉద్యమ స్ఫూర్తిని చాటేలా శేరిలింగంపల్లి గులాబీ సైన్యం కదిలి రావాలని స్పష్టం చేశారు. భారీ సంఖ్యలో సభకు తరలి వస్తామని రవీందర్ యాదవ్ ఈ సందర్భంగా కవితకు తెలిపారు. ఇంటికి ఒక్కరూ తమ నియోజకవర్గం నుంచి తరలి రానున్నట్లుగా స్పష్టం చేశారు.

# భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**





ములుగు/నూగూరు వెంకటాపురం/ఏప్రిల్ 25/అక్షరం న్యూస్:-

రైతుల భూసమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం దోహదం చేస్తోందని రైతులు ఈ సదవకా శాన్ని సద్వినియోగం చేసుకో వాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాత్రపురం రైతు వేదికలో ఏర్పాటుచేసిన భూ భారతి అవగాహన సదస్సు లో పాల్గొని ఆయన మాట్లాడారు.పట్టాదారు పాస్ పుస్తకాల్లో ఉన్నటువంటి తప్పిదాల సవ రణకు కొత్త చట్టంలో అవకాశం ఉందని తెలి పారు.రైతులు ఆందోళన చెందొద్దని సూచిం చారు.ఈ చట్టం ద్వారా రిజిస్ట్రేషన్,ముటేషన్, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు,సాదా బైనా మా,భూలావాదేవీల వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు.భూమి వివరాలు హద్దులు,కొలతలన్నింటికి ఒకే రికార్డ్ భూధార్ ను రూపొందించినట్లు తెలిపారు.ప్రతి గ్రామం లోకి అధికారులు స్వయంగా వచ్చి భూ సమస్య లను పరిష్కరిస్తారని అన్నారు.ప్రజలు కార్యాల యాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. క్రింది స్థాయి అధికారులు జారీ చేసిన ఉత్తర్వు లపై ఉన్నతాధికారులకు అప్పీల్ చేసుకునే అవకాశం చట్టంలో ఉందన్నారు.భూభారతి చట్టాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకో వాలని సూచించారు.అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు చేతుల మీదుగా 15 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కు లను అందజేశారు. స్థానిక తహసిల్దార్ పి. లక్ష్మి రాజయ్య,ఎంపీడీవో రాజేంద్రప్రసాద్,సీఐ బండారి కుమార్,వెంకటా పురం, వాజేడు ఎస్ఐలు కొప్పుల తిరుపతి రావు,రాజు కుమార్, రెవెన్యూ సిబ్బంది,పంచా యతీ కార్యదర్శులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ వాకర్స్ ఔదార్యం.

**క్యాన్సర్ బాధితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం**



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 25, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన క్యాన్సర్ బాధితుడు బత్తిని మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,సుల్తానాబాద్ వాకర్స్ తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. మృతుడు బత్తిని మహేష్ కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయంగా 25 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండును శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్, వాకర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్,కొమురవెల్లి భాస్కర్, చొప్పరి సుమన్, రిటైర్డ్ హెచ్ఎం రాజేంద్ర ప్రసాద్, మల్లేశం, ఉల్లంగుల శ్రీని వాస్, కొలిపాక రవీందర్, కందు నూరి కుమార్, కామని వెంకటేష్, నిట్టూరి శ్రీనివాస్, రామకృష్ణ, వేణు, ఎలిగేటి రమేష్, స్వామి, జాన్వి, పరుశరాములు, దూడం లింగమూర్తి, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం




సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), ఏప్రిల్ 25, అక్షరం న్యూస్.

ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని శుక్రవారం రోజు గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గర్రెపల్లి గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించి మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహించామని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ఉదయ్ కుమార్ తో పాటు సూపర్వైజర్ వెంకట్ రెడ్డి, వైద్య సిబ్బంది, ఏ.ఎన్.ఎం.లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం - 2025





- **అప్పీల్ చేసిన ప్రతీ ఒక్కరికీ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం ప్రకారం ప్రజలకు న్యాయం**
- **జిల్లా పాలనాధికారి కోయ శ్రీహర్ష**



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 24(అక్షరం న్యూస్) మండల కేంద్రంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో గురువారం భూభారతి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా పాలనాధికారి కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ వేణు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ బొద్దుల గంగయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారత్ ఆర్ ఓ ఆర్ చట్టం 2025 తో భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక అని భూ భారతి నూతన ఆర్వోఆర్ - 2025, చట్టంన్నారు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 25 రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని ప్రతి భూ సమస్య సులభంగా పరిష్కారం కోసం ఈ పోర్టల్ చాలా ఉపయోగ పడుతుందని, గతంలో చిన్న చిన్న భూ విషయాలు, సమస్యలు పరిష్కారం తమ పరిధిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడేవన్నారు, ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచించారు జారీ చేయడం జరిగిందని రైతు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులకు కేటాయించిన సమయంలో రైతుల దరఖాస్తు కు సమాధానాలు పరిష్కారం చూపే విధంగా ఈ కొత్త చట్టం ఉంటుందని అన్నారు .పూర్తిగా న్యాయమైన భూ సమస్యలను ప్రభుత్వం సూచించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం పరిష్కారం చేయుటకు పూర్తి అధికారాలు గ్రామ అధికారి తహసిల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి కలెక్టర్ స్థాయి లలో ఇప్పుడు వర్తిస్తుందని రైతులు ఎలాంటి భూ సమస్యలకైనా అప్పీల్ ద్వారా హక్కును పొంది స్వేచ్ఛ రైతులకు ప్రజలకు ఉంటుందని అన్నారు, గత ధరణి పోర్టల్ ద్వారా సామాన్య రైతులకు రెవెన్యూ అధికారులు న్యాయం చెయ్యలేక పోయారని, ప్రతి చిన్న విషయానికి సివిల్ కోర్టులకు వెళ్ళే వారని, కొందరు రైతులు కోర్టుకు వెళ్లే అంత ఆర్థిక స్తోమత లేకపోయేసరికి భూ సమస్యలను అలానే వదిలివేసారని, గుర్తుకు చేశారు, ప్రస్తుత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గొప్ప వేదిక కల్పించిందని జీపిఓ గ్రామ స్థాయిలో ఒక్క అధికారిని నియమించి వారస్వతం, ఏజెన్సీ భూ హద్దులు తదితర అంశాలపై వారికి నిర్దేశించిన సమయంలో కచ్చితంగా న్యాయం జరిగే విధంగా ఈ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టంన్నారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణిని పాతాళ లోకానికి తొక్కేద్దామని చెప్పారని చెప్పినది చెప్పినట్టుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని. గత ప్రభుత్వానికి ఏ చిన్న భూ సమస్య వచ్చిన అధికారుల చేతుల ఉండేది కాదని ఆ సమస్య పరిష్కరించడం కోసం కోట్ల చుట్టు తిరిగేవారని. ఇప్పుడు అలాంటి సమస్య లేకుండా నేరుగా అధికారులకే అధికారం ఇవ్వడం జరిగిందని దీంతో ప్రజలందరికీ రైతులకు అన్నారు. ధరణి పుట్టింది కామారెడ్డి భూముల కోసమని దాన్ని మొత్తం రాష్ట్రమంతా వర్తింప చేశారని ఎక్కడ ఎలాంటి పెండింగ్ ఉన్నాయో ఆ భూములు కొల్లగొట్టడానికి ఈ ధరణి తెచ్చారని అన్నారు అదేవిధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అదేవిధంగా రైతులకు ఎప్పటికప్పుడు అండగా ఉంటూ ఒక గింజ కటింగ్ లేకుండా పంపిస్తున్నామని అదేవిధంగా వడ్లు కొనుగోలు చేసిన తర్వాత త్వరగా తిన రైతుల అకౌంట్ డబ్బులు వేయిస్తున్న ఘనత మన జిల్లా కలెక్టర్ కె దక్కుతుందని అన్నారు ప్రత్యేక చొరవ తీసుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు గెలవకుండా అనేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి కోయ శ్రీహర్ష ఎమ్మెల్యే విజయ రమణారావు అదరపు కలెక్టర్ డి వేణు రెవిన్యూ డివిజనల్ అధికారి బొద్దుల గంగయ్య తాసిల్దార్ సునీత డిప్యూటీ తాసిల్దార్ బాలసాని అనిల్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్ గౌతమ్. ఎంపీడీవో టీ తిరుపతి ఎంపీఓ మహమ్మద్ షబ్బీర్ భాష ఫ్యాక్స్ చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి జూనియర్ రికార్డు అసిస్టెంట్ అనిల్ కుమార్ ఎంఈఓ వై రమేష్ మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు మహిళలు పాల్గొన్నారు.

# చిన్నారులు గర్భిణీ బాలింతలలో పోషకాహార లోపాన్ని అధిగమించాలి

- **ఘనంగా పోషణ అభియాన్ కార్యక్రమం**
- **పాల్గొన్న జిల్లా జడ్జి స్వప్న రాణి**



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఏప్రిల్ 25 అక్షరం న్యూస్: చిన్నారులు, గర్భిణులు, బాలింతలలో పోషకాహార లోపాన్ని అధిగమించలని, వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు స్త్రీశిశు సంక్షేమ శాఖ కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా జడ్జి స్వప్నరాణి అన్నారు. మంథని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో పోషణ అభియాన్ లో పోషణ పక్షం లో భాగంగా అంగన్వాడి ఫ్రీ స్కూల్ అన్వేత్ డే లో ఆమె పాల్గొన్నారు. ప్రభుత్వాలు వీరి కోసం ఎన్నో పోషకాహారాలను పంపిస్తుందని,వాటిని అర్హులైన వారందరికీ అందించాలని ఆమె సూచించారు. పెద్దపల్లి జిల్లా డిఎం%డ%హెచ్ ఓ అన్న ప్రసన్న, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ డి డబ్ల్యు ఓ వేణుగోపాల్ రావు లు మాట్లాడుతూ ప్రభుత్వము నిర్దేశించిన రీతిలో పోషన్ పక్వాడ్ అవగాహన కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని అన్నారు. ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. చిన్నారులు, కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలలో పోషకాహార లోపాన్ని నివారణకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పోషణ్ పఖ్వాడా యొక్క ఏప్రిల్ 8 నుండి ఏప్రిల్ 22 వరకు నిర్వహించబడుతోందని,

సాంకేతికత, సంప్రదాయాల సమ్మేళనంతో పిల్లలు, మహిళల్లో ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారాన్ని ప్రోత్సహించడం పోషణ్ అభియాన్ లక్ష్యమన్నారు.

పిల్లల అభివృద్ధికి కీలకమైన కాలం కాబట్టి, పోషన్ పఖ్వాడా-2025లో పిల్లల జీవితంలోని మొదటి 1,000 రోజులపై దృష్టి పెడుతుందన్నారు.గర్భిణీలు పోషకాహారం తీసుకుంటే పండంటి బిడ్డకు జన్మనిస్తారన్నారు.. అలాగే ప్రతిరోజు బలవర్ధకమైన ఆహారాన్ని కూడా తీసుకోవాలన్నారు. పిల్లల తల్లులకు ఇచ్చిన గ్రోత్ కార్డు లలో బరువు సూచించిన విధంగా ఉండాలని ప్రతి నెల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తీసుకువచ్చి పిల్లల బరువులు ఎత్తు లు తనిఖీ చేయించి వారి ఎత్తు బరువు, పెరిగేలా చూడాలని చెప్పారు.అలాగే ఫ్రీ స్కూల్ కు వచ్చే పిల్లలను ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడి కేంద్రాలకు పంపిస్తే ఆటపాటల విద్యతో పాటు అంగన్వాడి టీచర్లు పిల్లలను తల్లులుగా చూసుకుంటారని చెప్పడం జరిగింది. అలాగే పోషణ పక్షంలో భాగంగా చిరుధాన్యాలపై తల్లులకు కిశోర బాలికలకు వృద్ధులకు అవగాహన కల్పించడం జరిగింది. పోషన్ పక్వాడ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు, అన్న ప్రసన్నం చేశారు. విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. మంథని సిడిపిఓ పుష్పలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రామగిరి ఎంపీడీవో బద్రి శైలజ రాణి, అంగన్వాడీ సూపర్వైజర్లు పల్లె.అనిత, సరితా, స్వప్న, అనిత, శారద,అంగన్వాడీ టీచర్లు,ఆశాలు, ఆయాలు,గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండిస్తూ మల్లాపూర్ లో కొవ్వొత్తుల ర్యాలీ

కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 25 (అక్షరం న్యూస్)

ఈ నెల 22న జమ్ముకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ఉగ్రవాదులు నరమేదానికి పాల్పడి 26 మంది పర్యాటకులను హతమార్చారు.ఈ ఉగ్రదాడిని నిరసిస్తూ శుక్రవారం తిమ్మాపూర్ మండలం మల్లాపూర్



గ్రామంలో తాజా మాజీ ఉప సర్పంచ్ పర్శరాములు గౌడ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.గ్రామంలోని రాముల పాదాల వద్ద కొవ్వొత్తులు వెలిగించి శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు.అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు."భారత్ మాతాకీ జై"ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు.ఉగ్రవాదుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఒకశ్రేణి భావోద్వేగంతో కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం.



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఏప్రిల్ 25, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలంలోని సాంబయ్యపల్లి గ్రామ శివారులోని గర్రెపల్లి చెరువులో గుర్తు తెలియని మహిళ(40-45) మృతదేహం శుక్రవారం లభ్యమైందనీ ఎస్సై శ్రావణకుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. గుర్తు తెలియని మహిళ మృతదేహం కుళ్లిన స్థితిలో జిన్స్ ప్యాంటు, ఒకదానిపై ఒకటిగా మూడు షర్టులు వేసుకొని ఉందని, ఆమె ప్యాంటు జేబులో మధ్యప్రదేశ్ కు చెందిన లేఖన్ సింగ్ పేరుతో కలిగిన పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన డెబిట్ కార్డు లభించిందని. ఎవరైన ఆచూకి తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు లేదా ఎస్సై సెల్ నెంబర్ 8712656511కు సమాచారం అందించాలని కోరారు.

## ఏప్రిల్ 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు.....

**ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్)

ఏప్రిల్ 27న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ మోడల్ స్కూల్ లలో 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాలు, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఏప్రిల్ 27న నిర్వహిస్తున్న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పరీక్షల కేంద్రాల సమీపంలో గల ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాప్ లకు 200 మీటర్ల రేడియస్ లో సెక్షన్ 163 బి.ఎన్. ఎస్.ఎస్. యాక్ట్ అమలులో ఉంటుందని అన్నారు.ఏప్రిల్ 27న ఉదయం 8.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఈ సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడటానికి వీలు లేదని, ఎవరైనా ఈ ఆదేశాలను అతిక్రమిస్తే సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భూభారతి రైతుల బాధలను తీరుస్తుంది..

**పరికపల్లి శ్రీనివాస్ గౌడ్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25/ వైరా (అక్షరంన్యూస్)

భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని రైతుల భూములకు సంబంధించి దీర్ఘకాలంగా ఉన్న బాధలను, సమస్యలను తీరుస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన కొనిజర్ల మండల కేంద్రంలో మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రతాభావానికి తావు లేకుండా జవాబుదారితనాన్ని పెంచేందుకు భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టం ద్వారా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్వోఆర్ మార్పులు, చేర్పులు సాదాబైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని ఆయన అన్నారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులే గ్రామాల్లోని ప్రజల వద్దకు వచ్చి సమస్యలను పరిష్కరించే వేదిక భూభారతి అన్నారు. భవిష్యత్తులో భూములకు సంబంధించిన సర్వేలు చేసి భూముల కొలతలు హద్దులు, భూముల వివరాలను ఒకే పుస్తకంలో ఉండేలా ఆధార్ తరహాలో భూదార్ ను ప్రభుత్వం రూపొందించనున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం ద్వారా రైతుల భూములకు సంబంధించిన సమస్యలు సత్వరమే పరిష్కరించబడతాయన్నారు.

## నేలకొండపల్లి డిసిఎంఎస్ కేంద్రాన్ని, రైస్ మిల్లును సందర్శించిన పోలీస్ కమిషనర్..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్)

నేలకొండపల్లి మండలంలో గల జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) కేంద్రాన్ని, రాజేశ్వ రపురం లోని అరుణచల రైస్ మిల్లును శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. దాన్యం, కొనుగోలు, ట్రాన్స్‌పోర్ట్, కాంటాలు, బిల్లులు తదితర అంశాలపై రైతులతో మాట్లాడారు. మిల్లర్లతో మాట్లాడారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, మిల్లర్లకు, అధికారులకు సూచించారు. దాన్యం కొనుగోలు నుండి రైస్ మిల్లులకు తరలింపు వరకు కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ సంజీవ్, ఎస్సై సంతోష్ పాల్గొన్నారు.

# సింగరేణి భవిష్యత్ పరిరక్షణ కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టియుసి ఎల్లపుడు పోరాటం చేస్తుంది

- వచ్చే ఏడాది లోపు సింగరేణి కార్మికులకు పెర్క్స్ మీద ఇన్ కమ్ టాక్స్ మాఫీ.
- కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇస్తే కవిత బోగస్ అనటం సిగ్గుచేటు.
- సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 25 అక్షరం న్యూస్:

సింగరేణి భవిష్యత్ పరిరక్షణ కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టియుసి ఎల్లపుడు పోరాటం చేస్తుంది తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఐఎన్టియుసి ఆర్ జి శ్రీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓసిపి టు లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్లో జనక్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని దాని వల్ల వేల కుటుంబాల భవిష్యత్ ప్రమాదంలో పడే అవకాశం ఉందని. దాన్ని కాపాడుకునే బాధ్యత కార్మికులందరి మీద ఉందన్నారు. 2015 లో అప్పుడు ఉన్న బి ఆర్ ఎస్, మోదీ తెచ్చిన బిల్లు ఎం ఎం డి ఆర్ ఆక్ట్ కి మద్దతు తెలిపి ఇప్పుడు బొగ్గు గనుల ఆక్షన్ లో పాల్గొనకుండా సింగరేణి కి బొగ్గు గనులు రాకుండా కెసిఆర్ బినామీలకు ఇచ్చి సంస్థ నష్ట పోవడానికి ముఖ్య కారకులని వాళ్లకు పోయిన ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పిన సిగ్గు లేకుండా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని. మొన్న కవిత గోదావరిఖని లో మాట్లాడుతూ సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చింది బోనస్ కాదు బోగస్ అనటం సిగ్గుచేటని వాళ్ల నాన్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులు లేరని అంటే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాకా ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి వర్యులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల కృషి ఫలితంగా సింగరేణి లో ఉన్న 25 వేల కాంట్రాక్టు కార్మికులకు దేశంలో ఎక్కడ లేని విధంగా 5000 రూపాయల లాభాల వాటా ఇచ్చామని. అలాగే పెండింగ్ లో ఉన్న అనేక సమస్యలు పరిష్కరిస్తామని గత వారం సింగరేణి మరియు కార్మికుల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రివర్యులు భట్టి విక్రమార్క ని కలిసి కేంద్రం నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తామని. గతంలో సింగరేణి బిఫర్ వెళ్ళినపుడు 462 కోట్ల పెట్టుబడి పెట్టించిన ఘనత మాకుందని అప్పుడైనా ఇప్పుడైనా ఎప్పుడైనా సింగరేణి సంస్థ మరియు కార్మికుల సంక్షేమం కేవలం ఐ ఎన్ టి యు సి వల్లే సాధ్యం అవుతుంది అన్నారు, అంతే కాకుండా సింగరేణి కార్మికుల సొంతింటి కల , పార్క్స్ మీద ఐటీ మాఫీ , మారుపేర్ల మార్పు, మెడికల్ బోర్డు సమస్యలు , డంపర్ ఆపరేటర్ల డీ టు సి ప్రమోషన్స్

వంటి అనేక అంశాలను ప్రభుత్వం తో చర్చిస్తున్నట్టు వాటి సాధన కోసం కృషి చేస్తాం అని అన్నారు. అంతే కాకుండా సింగరేణి కేవలం బొగ్గు ఉత్పత్తి ఏ కాకుండా మెటల్ మైనింగ్, సౌర విద్యుత్తు, విండ్ పవర్ వంటి విద్యుత్ ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని.ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి,జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్, జిల్లా అధ్యక్షులు దాస్, సెక్రటరీలు గడ్డం తిరుపతి, ఉయ్యాల కుమార స్వామి, రామారావు,రాజకుమార్, పిట్ కార్యదర్శి మనోహర్,రాజేందర్, కొమురయ్య, జి శ్రీనివాస్,గౌడ సత్యనారాయణ, ఏ సత్యనారాయణ, మహిళా విభాగం నాయకురాలు తిలక్ ప్రియ, చందన, ప్రత్యూష, వసుంధరా , కాంట్రాక్టు కార్మికుల నాయకులు ఉడుత శంకర్, కిరణ్ రెడ్డి , రాజేందర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# సీతారామ ప్రాజెక్ట్ లకు టీఏసీ గ్రీన్ సిగ్నల్

- పరుగులు పెట్టనున్న సీతారామ ప్రాజెక్ట్
- సీఎం రేవంత్, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కు మంత్రి తుమ్మల ధన్యవాదాలు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్)

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ , సీతమ్మ సాగర్ మల్టీ పర్పస్ ప్రాజెక్ట్ సమీకృత డి.పి.ఆర్ కుసెంట్రల్ వాటర్ కమిషన్ (సాంకేతిక సలహా కమిటీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో సీతారామ ప్రాజెక్టు పనులకు అడ్డంకులు తొలగిపోయాయి. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కల సాకారం దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేయాలని తలంపుతో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మహబూబాద్ జిల్లా ప్రజల పక్షాన రైతాంగం పక్షాన మంత్రి తుమ్మల సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. టి ఏ సి సీతారామ ప్రాజెక్టులకు పచ్చ జెండా ఊపడంతో లక్షలాది ఎకరాల బీడు భూములు సాగులోకి రానున్నాయి. 2023 జనవరి 27న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మరియు సీతమ్మ సాగర్ మల్టీ పర్పస్ ప్రాజెక్ట్ డి.పి. ఆర్ ను అనుమతులు కొరకు సెంట్రల్ వాటర్ కమిషన్ కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. దీంతో పలుమార్లు సమావేశాలు తర్వాత ప్రాజెక్టుకు అనుమతులు టీఏసి నిర్ణయం తీసుకుంది. సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో 11 నియోజకవర్గాలు 31 మండలాల్లో 4,15,620 ఎకరాల కొత్త ఆయకట్టు మరియు 3,72,068 ఎకరాల స్థిరీకరణ ఆయకట్టు సాగులోకి రానుంది.

ఈ ప్రాజెక్ట్ కి సెంట్రల్ వాటర్ కమిషన్ హైడ్రాలజీ డైరెక్టరేట్ నుండి 67.05 టి.యమ్.సి (సాగు నీటికి 63.13 టి.యమ్.సి, అలాగే త్రాగు నీటి కోసం 2.12 టి.యమ్.సి మరియు ఎవపోరేషన్ కి 1.80 టి.యమ్.సి) కి అనుమతులు లభించాయి.సీతమ్మ సాగర్ మల్టీ పర్పస్ ప్రాజెక్ట్ ద్వారా 282.80 మెగా వాట్ జల విద్యుత్ ఉత్పత్తి కి సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతులు ఇచ్చినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మరియు సీతమ్మ సాగర్ మల్టీ పర్పస్ ప్రాజెక్ట్ డి.పి.ఆర్ కు సంబంధించి సెంట్రల్ వాటర్ కమిషన్ (సి డబ్ల్యు సి) వారి నుండి సాంకేతిక సలహా కమిటీ అనుమతుల కోసం ఫిబ్రవరి 12న కేంద్ర జలశక్తిశాఖ సెక్రెటరీ దేబశ్రీ ముఖర్జీ ఆధ్వర్యంలో టెక్నికల్ అడ్వైజరీ కమిటీ 157 వ సమావేశంలో ఫైల్ అందజేసినట్లు మంత్రి తుమ్మల వివరించారు. ప్రస్తుతం సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రధాన కాలువ 104 కిలోమీటరు వరకు నిర్మాణం

పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. అలాగే సత్తుపల్లి ట్రంకు %ఽ% పాలేరు లింకు కాలువలో 60 కిలోమీటర్ల వరకు పూర్తి పూర్తి చేసినట్లు వెల్లడించారు.మిగిలిన 125 కిలోమీటర్ల కాలువ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. 8 డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీలు అన్నింటికీ టెండర్లు నిర్వహించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన భూసేకరణ నిమిత్తము ఎల్ పిషెడ్యూల్స్ సంబందిత జిల్లా కలెక్టర్లను (ఖమ్మం , కొత్తగూడెం) గ్రామసభలు మరియు ఎంజాయిమెంట్ సర్వే పురోగతి దశలో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టును పరుగులు పెట్టించి నిర్మాణం పూర్తి చేసి ప్రజల కు సాగు, త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

### ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ

## తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25/తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలో మల్సూర్ తండా రైతులు గత నెల రోజుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సరైన సమాధానం చెప్పకుండా తాత్సారం చేసిన ఫలితంగా తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో తల్లాడ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా ఈ ధర్నాను ఉద్దేశించి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సన్న రకాలు పండించాలని ప్రభుత్వం నిర్ణయం మేరకు రైతులు పండించిన ధాన్యం కొనుగోలు సెంటర్లలో కొనుగోలు చేయకుండా మిల్లర్లతో మిల్లర్లతో మాట్లాడుకోమని బాధ్యత లేని సమాధానం చెబుతున్నారు మిల్లర్లు క్వింటా ధాన్యానికి 10 కేజీలు చొప్పున కటింగ్ ఇస్తే దించుకుంటామని చెప్పటం ప్రభుత్వం తమ బాధ్యత నుండి తప్పుకున్నట్లు ఉందని అన్నారు ఆరబోసిన ధాన్యానికి అకాల వర్షాలు ధాన్యం చెడిపోయే ప్రమాదం ఉందని టార్పాలిన్ పట్టాలు కొనుగోలు సెంటర్లో అందుబాటులో ఉంచాలని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి రోడ్డు దిగ్బంధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ ధర్నాను ఉద్దేశించి తాసిల్దార్ వెంటనే కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తామని రైతుల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు పులి కృష్ణయ్య చల్లా నాగేశ్వరరావు షేక్ మస్తాన్ దశరథ నాయక్ మాలోత్ హనుమ బానోతు సైదా బానోతు బాల మాలోత్ మాన్సింగ్ భూక్య పీకు భూక్య రవి భూక్య శీను తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాల సాధనకే బీజేపీ ప్రయాణం





- అంబేద్కర్ చూపిన మార్గమే దేశ భవిష్యత్‌కి దీపం...
- దళిత చైతన్యానికి నూతన దిక్సూచి అంబేద్కర్ సిద్ధాంతాలపై ..
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కిషోర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు
- ఆత్మీయ సందేశాలు.

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్)

భారత దేశ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం కేవలం ఒక మనిషి బయోగ్రఫీ కాదు ం అది ఒక ఉద్యమం. ఆయన ఆత్మవిశ్వాసం, విద్యాధికారం, సమానత్వం పట్ల నిబద్ధత ఈ దేశపు సామాజిక నిర్మాణాన్ని ఆధునిక దశకు చేర్చిందనీ బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కిషోర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఖమ్మం పట్టణంలోని రత్న గార్డెన్స్‌లో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను రాజకీయంగా కొనసాగిస్తూ, దళిత సమాజాన్ని ప్రధాన వర్గంగా గుర్తించాల్సిన సమయం వచ్చిందని బీజేపీ నాయకులు స్పష్టంగా ప్రకటించారు. ఆయన చూపిన మార్గమే దేశ భవిష్యత్‌కి మార్గదర్శి అని, బీజేపీ పార్టీ సైతం అదే ధ్యేయంతో నడుస్తోందని వారు అభిప్రాయపడ్డారు.

అంతే కాకుండా అంబేద్కర్ ఆలోచనలే నేటి భారత శాసన వ్యవస్థకి ప్రాణం. ఆయన లేకపోయుంటే దేశంలో సామాజిక న్యాయం అనే పదం వినిపించేదే కాదు. బీజేపీకి అంబేద్కర్ ఆశయాలపై అమితమైన గౌరవం ఉంది. మోదీ నేటికీ వారి స్థూపాలను అభివృద్ధి చేస్తూ, 'పంచతీర్థ' ప్రాజెక్ట్ ద్వారా ప్రపంచానికి ఆయన గొప్పతనాన్ని చాటుతున్నారు," అని గర్వంగా వెల్లడించారు.

"విద్య, ఉద్యమం, రాజకీయం %-% ఈ మూడు పదాలతో అంబేద్కర్ జీవితం వర్ణించవచ్చు. ఆయన ఒక



వ్యక్తి కాదు %-% ఒక నిత్య చైతన్యం. బీజేపీ దళితులకు కేవలం ఓట్లు అడిగే పార్టీ కాదు, వారు జీవించేందుకు అవకాశాలు కల్పించే పార్టీ. అంబేద్కర్ కలల సమాజం కోసం మేము విధేయతతో కృషి చేస్తాము," అని వారు స్పష్టం చేశారు.అదేవిధంగా "నేటి యువతకు అంబేద్కర్ జీవితం ఒక పాఠశాల. బీజేపీ ఎస్సీ మోర్చా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అంబేద్కర్ గ్రంథాలపై పోటీలు, బౌద్ధ సాహిత్య ప్రదర్శనలు, సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నాం. సామాజిక సేవే మాకు అసలైన మహాయజ్ఞం," అని పేర్కొన్నారు. "ఇప్పటికీ కొన్ని వర్గాలు అంబేద్కర్ గౌరవాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నాయి. కానీ బీజేపీ మాత్రం ఆయన్ని దేశభక్తిగా, సమానత్వ పురస్కర్తగా చూస్తుంది. మేము ఆయనను ఓ ఓటు బ్యాంకుగా కాదు, ఓ మార్గదర్శిగా చూస్తాం," అని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సుదర్శన్ , ఖమ్మం జిల్లా పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు , నున్న రవికుమార్ ,ఆల్లిక అంజయ్య , రవి రాథోడ్ ,వీజా రెడ్డి , సుబ్బారావు, గుప్తా , బెనర్జీ , రేగన్ ప్రతాప్, వేరెల్లి రాజేష్, కందుల శ్రీకాంత్, ఉష , సరస్వతి ,ఏలూరు నాగేశ్వరావు , బిజెపి రాష్ట్ర జిల్లా దళిత సామాజిక వర్గ పెద్దలు పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారికీ తోపుడు బండీ వితరణ..




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25/ వైరా (అక్షరంన్యూస్ )

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో లయన్ ఉంద్రు శ్యామ్ బాబు వరలక్ష్మీ దంపతుల కూతురు ఉంద్రు అక్షర శిరి పుట్టినరోజుసందర్భంగా వైరా కి చెందిన రోడ్డు పక్కన చిరు వ్యాపారం చేసుకుంటున్న రాధా కు నాలుగు చక్రాల బండినీ అందించారు. ఈ కార్యక్రమము లో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ చిరు వ్యాపారులను ఆదుకోవటం లో గ్రేట్ విజన్ క్లబ్ ముందు వుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమములో జివిస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, డిజెఎస్ లగడపాటి ప్రభాకరరావు, జెసి ఉంద్రు వరలక్ష్మీ, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మీ, రాంగోపాల్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ.



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఏప్రిల్ 25, అక్షరం న్యూస్.

పర్యటకులపై ఉగ్రవాదుల దాడికి నిరసనగా విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామంలో కవొత్తులు తో మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఉగ్రవాదులు దాడి చేసి చంపివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ప్రకాండ కార్యదర్శి కొమ్మిడి కుమార్ రెడ్డి, కనుకుల అధ్యక్షులు అప్పని సదయ్య, రామునిపల్లి అధ్యక్షులు రమేష్ చారి, ఏ.బీ.వీ.పీ సుల్తానాబాద్ నగర కార్యదర్శి మెరుగు సిద్దార్థ,కనుకుల గోరక్షక్ నందిక్, కార్యకర్తలు శ్రీనివాస, హరీష్, సాత్విక్, ప్రణయ్,శివ సాయి, సన్నీ,హరీష్,అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం లో ఉగ్ర దాడి నీ ఖండిస్తూ. .మృతి చెందిన కుటుంబాలకు ఆత్మలకు శాంతి కలగాలిని కొవ్వొత్తుల ర్యాలీ..

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 /వైరా (అక్షరంన్యూస్)

జమ్మూ కశ్మీర్ పహల్గాం లో ఉగ్ర దాడి నీ ఖండిస్తూ మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్ద మునగాల గ్రామంలో కొవ్వొత్తులు ర్యాలీ నిర్వహించి చనిపోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, పాకిస్తాన్ తీవ్రవాదులు చేసిన ఘాతకాన్ని తీవ్రంగా ఖండించారు తదనంతరం గ్రామస్తుల అందరితో కలిసి మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి బైరం బాలరాజు, దాసరి వీరబాబు, గంజి రామారావు, పల్లె కంటి నరేష్, తేలూరు ప్రకాష్ , పిట్టల భద్రయ్య, ముస్లిం సోదరులు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున పాల్గొని, చనిపోయిన వారికి నివాళులర్పించారు.

## యేసే మార్గం..యేసే సత్యం..యేసే జీవం..

**సువార్త ఉజ్జీవ మహాసభలలో బ్రదర్ విజయ్ కుమార్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25/తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ ,కరుణ,దయ,త్యాగం,సేవ,పాప క్షమాపణలకు ప్రతిరూపమే యేసు అని బ్రదర్ విజయ్ కుమార్ అన్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలో గల కుర్నవల్లి గ్రామంలోని మహా ఘనుడు ప్రార్థన మందిర ఆవరణంలో మహాగణుడు అపోస్తులిక్ మినిస్ట్రీస్ ద్వారా యేసుక్రీస్తు సువార్త ఉజ్జీవ మహాసభలను జీసస్ పాస్టర్ ఫెలోషిప్,యూనిటీ పాస్టర్ సహకారంతో నిర్వహిస్తున్న ఉజ్జీవ మహాసభల చివరి రోజు కంచికచర్ల ప్రాంతం నుండి హార్మోన్ మినిస్ట్రీస్ ద్వారా బ్రదర్ విజయకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని సువార్తను ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన ఉపదేశిస్తూ విశ్వ మానవ పాపాలను తన పరిశుద్ధ రక్తంతో కడిగి వేసి పాప క్షమాపణ కలిగించేందుకు వచ్చిన మహానీయుడు యేసయ్య అని తెలియజేశారు.మానవ రూపంలో పుట్టి,దాసుని స్వరూపాన్ని ధరించి,తనను తానే రిక్తునిగా చేసుకొన తలచి ఈ లోకానికి వచ్చిన దైవ కుమారుడే యేసు అని,లోక రక్షకుడైన యేసు మార్గాన్ని అందరూ అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహాఘనుడు ప్రార్థన మందిర పాస్టర్ ఏసురత్నం,కన్వీనర్ కే కృపానందం, చుట్టుపక్కల గ్రామాలలోని ప్రార్థన మందిరం పాస్టర్లు,సంఘస్తులు కుటుంబరావు, మౌనిక,రవి, వసంతరావు,విగ్నేశ్వర్ రెడ్డి, ప్రకాష్,రమణ, వెంకటేశ్వర్లు, దైవ సేవకులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు జర్నలిస్టుల నివాళిలి



పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 25 అక్షరం న్యూస్

జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాం వద్ద అమాయక ప్రజలపై జరిగిన ఉగ్రదాడిని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీయూడబ్ల్యూజే - ఐజేయు) తీవ్రంగా ఖండించింది. ఇది పిరికిపంద చర్య అని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ అన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహం ముందు టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టులు కొవ్వొత్తులు వెలిగించి మృతి చెందిన పర్యాటకులకు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బుర్ర సంపత్ కుమార్ మాట్లాడుతూ అమాయక పౌరులపై జరిగిన ఈ దాడులు బాధాకరమని, సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి దుఃఖంలో పాలుపంచుకుంటున్నామని చెప్పారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దేశాభివృద్ధికి, మానవత్వానికి వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబాలకు ఈ కష్ట సమయంలో ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జమ్మూ కాశ్మీర్‌లో శాంతియుత వాతావరణం నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చింతకింది చంద్రమొగిళి, గుడ్ల శ్రీనివాస్, యండీ.గౌస్ పాషా, ప్రవీణ్ రెడ్డి, వీరమల్ల విద్యాసాగర్ రావు, పంది కుమార్, ముత్యాల కృష్ణమూర్తి, కొలిపాక కృష్ణ, మోదుంపల్లి సాగర్, ఈదునూరి జైపాల్, తిరుమల సురేష్, మోలుగూరి కమల్, జాపతి సంజీవ్, కన్నూరి ఆంజనేయులు, యండీ.ఇబ్రహీం, మాజీద్ పాషా, యండీ.వలీ పాషా, తిరుపతి, కొలిపాక సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ర్యాంకు రావడం చాలా సంతోషకరమైన విషయం..

**వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 /వైరా (అక్షరంన్యూస్)వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం హెచ్ ఈసీ గ్రూపులో రాష్ట్రస్థాయి లో అత్యుత్తమ మార్కులు రావడం చాలా సంతోషకరమైన విషయమని వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ తెలిపారు. శుక్రవారం వైరా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం హెచ్.ఈ.సీ.చదువుతూ (491/500) మార్కులు సాధించడం చాలా సంతోషకరమైన విషయమని లిఆర్ట్స్ గ్రూపులో ఇన్ని మార్కులు రావడం చాలా గొప్ప విషయం అని తెలుపుతూ, మార్కులు సాధించిన కళాశాల విద్యార్థిని ఎన్ మనీ సంపన్నును శాలువతో అభినందించడం జరిగింది. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైరా లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి సంబంధించిన ఎస్టిమేట్స్ అన్ని కూడా త్వరలో ఆమోదం జరుగుతుందని తెలుపుతూ, వైరా కళాశాల అభివృద్ధి తన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి ఎల్. నవీన జ్యోతి, టీచింగ్ నాన్ -టీచింగ్ సిబ్బంది ,డాక్టర్ కుప్పిశెట్టి సురేష్ ,బండి ఈశ్వర్ ,ఎక్కిరాల రాంబాబు ,పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



## 27న జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు మహమ్మద్ రంజాన్**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 25:

ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించి తలపెట్టిన బీఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ సభకు రఘునాథపల్లి మండలం నుండి బీఆర్ఎస్ మైనార్టీ నేతలు, యూత్ నాయకులు, మేధావులు,అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జనగామ జిల్లా బీఆర్ఎస్ మైనార్టీ సెల్ నాయకుడు మహమ్మద్ రంజాన్ అన్నారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ రజతోత్సవ సభతో కాంగ్రెస్ పార్టీలో వణుకు పుడుతుందని అన్నారు. కనీవిని ఎరగని రీతిలో ఈసభ జరగబోతుందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు, 420 హామీలను ఇచ్చి నెరవేర్చలేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం కొనసాగిస్తామని మహమ్మద్ రంజాన్ అన్నారు

## మలేరియా నిర్మూలన మనందర బాధ్యత..

- **ఆరోగ్యమే మహాభాగ్యం, పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులను అరికట్టవచ్చు ..**
- **ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఐ రత్న మనోహర్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఐ రత్న మనోహర్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ మలేరియా వ్యాధి దోమ కాటు వల్ల వస్తుందని కాబట్టి ఈ యొక్క దోమల వృద్ధిని నిర్మూలించినట్లయితే మలేరియా అని అరికట్టవచ్చునని తెలియజేశారు.ఈ దోమల అభివృద్ధి నీటి నిల్వల వల్ల కొద్ది చెందుతాయని తెలియజేస్తూ నీటి నిల్వలో లేకుండా జాగ్రత్త పడాలని తెలిపారు . ప్రతి శు క్రవారం డ్రైడే పాటించాలని, మలేరియా నిర్మూలన మనందర బాధ్యత, ఆరోగ్యమే మహాభాగ్యం, పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులను అరికట్టవచ్చు

అని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు పెద్ద పుల్లయ్య, భద్రమ్మ ,ఝాన్సీ లక్ష్మి సిబ్బంది కళావతి ,శ్రీనివాస్ ,ప్రభాకర్ రెడ్డి, కృష్ణ ఏఎన్ఎంలు కుమారి నిర్మల ఆదిలక్ష్మి శ్రావణి రాంబాయి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉగ్రదాడి నిందితులను కఠినంగా శిక్షించాలని మండల కేంద్రంలోకొవ్వొత్తుల ర్యాలీ




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 25: జమ్ము కాశ్మీర్లోని పహల్గామ్లో పర్యాటకులపై ఉగ్రదాడికి పాల్పడిన పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, ఉగ్రదాడిలో అసువులుబాసిన అమరుల ఆత్మకు శాంతి చేకురాలని నివాళులర్పిస్తూ అఖిల పక్షం నాయకులు మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డుపై శుక్రవారం రాత్రి కొవొత్తుల ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో కోళ్ల రవి గౌడ్, పేర్ని రవి, బాసుమియా, ప్రభాకర్, బిర్రు మధు, హరినాథ్, జహంగీర్, హరీష్, విజయభాస్కర్ రెడ్డి, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 25: హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27 జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు కాలిపడకన వెళ్లేందుకు రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తాళ్లకొండ మండలం దేవునిపడకల్ గ్రామానికి చెందిన కు మ్మరి మల్లేష్ ఆధ్వర్యంలో ఈ నెల 22న (మంగళవారం) ఆరుగురు యువకులు బయలుదేరారు. శుక్రవారం సాయంత్రం. కాలినడకన బయలుదేరిన యువకులు రఘునాథపల్లికి చేరుకున్నారు. వీరిలో ఇద్దరు మైనర్లు ఉన్నారు.

# సమగ్ర భూ సర్వే చేయాలి ..

- **భూమి కలిగిన ప్రతి రైతుకు భూధార్ కార్డు ఇవ్వాలి**
- **రక్షిత కౌలుదారి చట్టం అమలు చేయాలి ..**
- **భూ భారతి చట్టం అవగాహన సదస్సు లో**
- **తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 /వైరా (అక్షరంన్యూస్)

వైరా:- భూ భారతి చట్టం లో మొదటి ప్రాధాన్యత సమగ్ర భూ సర్వే కి ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శు క్రవారం వైరా తహశీల్దార్ కెవి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన భూ భారతి చట్టం అవగాహన సదస్సు లో రాంబాబు మాట్లాడుతూ 1948 ఖాస్ర పహాణీ రికార్డు వచ్చింది అని తర్వాత 1971 ఆర్ఓఆర్ చట్టం వన్ బి రికార్డు ,2017 లో భూ ప్రక్షాలన,2020 ధరణి రికార్డు వచ్చిన భూ సమస్యలు శాశ్వత పరిష్కారం లభించలేదని అన్నారు. భూమి ధరలు పెరగడం మరియు ధరణీ పోర్టల్ వలన భూ సమస్యలు జటిలమైన పరిస్థితి నెలకొంది అన్నారు. సమగ్ర భూ సర్వే మాత్రమే భూ యజమాన్య సమస్యలు పరిష్కారం చేస్తున్నారు.రైతులు సమస్యలు పరిష్కారం కావాలంటే 1950 రక్షిత కౌలుదారు చట్టం,2011 లైసెన్స్ సాగు దారుల చట్టం అమలు చేయాలని భూ యాజమాన్య హక్కులు కలిగివున్న రైతులతో పాటు కౌలు రైతులకు బ్యాంకు రుణం, ప్రభుత్వ సబ్సిడీ, సహాయం అందించాలి అని కోరారు. సాదాబైనామ దరఖాస్తులు 2020 అక్టోబర్ 10 నుంచి 2020 నవంబర్ 11 వరకు అలైన్ చేసిన దరఖాస్తులను పరిశీలించి పాస్ పుస్తకాలు ఇవ్వాలనే సెక్షన్ లో మార్పు చేసి 2014 వరకు భూములు తెల్ల కాగితం పై క్రయం పొందిన రైతులందరికీ అవకాశం ఇవ్వాలని ఐదు ఎకరాల లోపు భూమి విస్తీర్ణం కలిగిన రైతులకు ఉచితంగా పాస్ పుస్తకాలు అందించాలి అని కోరారు, భూ భారతి చట్టం లో పట్టాదారు కాలంతోపాటు అనుభవదారు కాలం పునరుద్ధరణ చేయాలని వైరా మండలం లో నవాబు నజార్థీన్ భూములు వందలాది ఎకరాల సాగు భూములు కు పట్టా దార్ పాస్ పుస్తకాలు లేక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు,జాగీర్థార్, జమిందార్ ల పేర్లు శాశ్వతంగా భూ రికార్డులు నుంచి తొలింగిచాలని డిమాండ్ చేశారు, భూ రికార్డులు సవరణ, రిజిస్ట్రేషన్,మ్యూటిషన్ తప్పులకు రెవిన్యూ అధికారులు పై చర్యలు ఉండవు అనే రూల్ పూర్తిగా తొలిగించాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ,పట్టణ నాయకులు హరి వెంకటేశ్వరరావు, కృష్ణమాచారి,వెంపటి రాజా, అమరనేని కృష్ణ మాడపాటి రాజేష్, రైతులు పాల్గొన్నారు

# భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం....



- **వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**
- **ఏన్కూరు మండల కేంద్రంలో నిర్వహించిన**
- **భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే..**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్)

భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తయారు చేశామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం ఏన్కూరు మండల కేంద్రంలోని కమ్మ వారి కళ్యాణ మండపంలో నిర్వహించిన భూ భారతి భూమి హక్కుల చట్టం-2025 అవగాహన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూలి భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు కట్టబెట్టింది అని, వాటిని భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు. తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని, విఆర్ఓ వ్యవస్థ, అనుభవదారు కాలం మళ్ళీ వస్తుందని, భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు పరిగణలోకి తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. రైతాంగ భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని, హక్కుల రికార్డుల వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు.

భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చని, అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టుకు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. అంతకుముందు అదనపు కలెక్టర్ భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్ గౌడ్, వ్యవసాయ శాఖ ఏ.డి. కరుణ శ్రీ, ప్యాక్స్ చైర్మన్ శెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, ఏన్కూరు మండల తహసీల్దార్ సి.హెచ్. శేషగిరి రావు, ఎంపీడీఓ రమేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహా రావు, ఎంపీఓ జీవీఎస్. నారాయణ, పంచాయతీ సెక్రటరీలు, ఏ.ఈ.ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి, పోతురాజు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తుంబూరు దయాకర్ రెడ్డి, మేకల మల్లి బాబు యాదవ్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్)

నేలకొండపల్లి మండలం భైరవుని పల్లి గ్రామంలో యాదవులంతా భైరవనిపల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో రాజకీయాలు వర్గాల కతీతంగా నూతనంగా గంగమ్మ తల్లి గుడిని ఏర్పాటు చేసుకుని శుక్రవారం నాడు గంగమ్మ తల్లి,పోతురాజు విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం ఘనంగా జరిగింది. . వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు గారి ఖమ్మం క్యాంప్ ఆఫీస్ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా అఖిలభారత యాదవ్ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు యాదవ్ లు పాల్గొన్నారు. గ్రామంలోని యాదవులు ఘన స్వాగతం పలికి గంగమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పంటలు పుష్కలంగా పండాలని, సమృద్ధిగా వానలు కురవాలని, ప్రజలందరికీ అవసరమైనప్పటికీ అనాదిగా

కురుమ యాదవులు మాత్రమే గంగమ్మ తల్లికి, పోతురాజుకు బోనాలతో మొక్కులు తీర్చుకొని సేవిస్తుంటారని, ప్రతి గ్రామంలో ఈ సాంప్రదాయం కలిగి ఉండటం చాలా గర్వకారణం అని పేర్కొన్నారు. వనభోజనాల సాంప్రదాయం కూడా శ్రీకృష్ణ పరమాత్మ కాలము నుండి కొనసాగటం చాలా గొప్ప సాంప్రదాయమని తెలిపారు. భైరవునిపల్లి గ్రామంలో ఇంటిలోనుండి బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా గుడి వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించారు. గ్రామం అంతా పండుగ వాతావరణం తో జాతరను తలపించింది . విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొని వచ్చి ప్రతిష్ట చేయడం జరిగింది.



పూజారులు జొన్నభట్ల ప్రసాద్ శాస్త్రి నాగయ్య శాస్త్రి ఆధ్వర్యంలో యంత్ర స్థాపన, కళ్యాణం, విగ్రహ ప్రతిష్ట, దృష్టి


కుంభం, పూర్ణాహుతి, మహదాశీర్వచనం కార్యక్రమాలతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మల్లెబోయిన శ్రీనివాస్, మల్లె బోయిన ఉపేందర్, చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, కనక బండి కనకరాజు బుర్ర వెంకన్న, బాలిన చిన్న నారాయణ కనక బండి రమేష్, నూక చిన్న నాగయ్య బొల్లం సత్యనారాయణ, కనక బండి సత్యనారాయణ నూక సీతారాములు, కవిత, బొల్లం రామారావు నూక వెంకటేశ్వరరావు,బుర్రనాగభూషణం, బాలిన కోటయ్య శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య కొర్లకుంట నాగేశ్వరరావు, గోళ్ళ శ్రీనివాసరావు మరికంటి రమేష్ మరియు గ్రామస్తులు యాదవ బంధువులు మిత్రులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి జాతర మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ యాదవ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కూరాకుల నాగభూషణం యాదవ్ జిల్లా కార్యదర్శి గుమ్మా రోశయ్య యాదవ్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్)

పాలేరు: నేలకొండపల్లి మండలం, భైరవుని పల్లి గ్రామం, గంగమ్మ తల్లి జాతర మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ యాదవ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కూరాకుల నాగభూషణం యాదవ్ జిల్లా కార్యదర్శి గుమ్మా రోశయ్య యాదవ్ ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ యాదవులందరూ కలిసి కొలిచే తల్లి గంగమ్మ తల్లి అని అదేవిధంగా తెలంగాణలో వచ్చే రెండు నెలలు రైతాంగమంతా వ్యవసాయానికి సిద్ధంగా ఉంటుంది కాబట్టి వారికి అనుకూలంగా సకాలంలో వర్షాలు పడి వ్యవసాయ రైతు కూలీ కుటుంబాలు అన్నీ కూడా పాడిపంటలతో కళకళలాడుతూ ఉండాలని వారు ఆ గంగమ్మ తల్లిని ప్రార్థించారు.

అదేవిధంగా 70 సంవత్సరాల వయసు ఉన్న మన కూరాకుల నాగభూషణం బాబాయ్ యాదవుల అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నటువంటి తీరుకి నిదర్శనంగా యాదవులంతా కలిసి వారిని మరియు



జిల్లా కార్యదర్శి గుమ్మ రోశయ్య ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రోశయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని యాదవులకు ఏ కష్టం వచ్చినా తన వంతుగా అండగా ఉంటానని యాదవులు రాజకీయంగా అభివృద్ధి చెందాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ పాల్గొన్నారు

## రెవెన్యూమంత్రి పేరిట వసూళ్లకు..పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్..

- అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు..
- మంత్రి పొంగులేటి హెచ్చరిక..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్)

హైదరాబాద్:- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఎ) ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి ( వయస్సు 34), మచ్చ సురేష్ ( వయస్సు 30) హైదరాబాద్ నాగోల్‌లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పిఎలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు.

ఇక నుండి తన పిఎలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072 / 040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పాక్ ఎప్పుడూ పక్కలో బల్లెమే !

న్యూఢిల్లీ,ఏప్రిల్25(అక్షరంన్యూస్)

భారత్‌లో ఉగ్రదాడులు జరినప్పుడల్లా పాక్ బుకాయింపులతో కాలక్షేపం చేస్తుంది. తనకు సంబంధం లేదని చెబుతుంది. ఉగ్రవాదులకు మాదేశంలో స్థానం లేదని చెప్పడం కూడా అలవాటు చేసుకుంది. ముంబై ఉగ్రదాడుల సమయంలోనూ ఇదే చెప్పింది. అలాగే అజ్మల్ కసబ్ గురించి వివరాలు చెప్పినా కసబ్ మా దేశస్థుడు కాదని బొంకింది. చివరకు కసబ్ పుట్టుపూర్వోత్తరాలు బయటపడ్డాక కూడా అదే పాట పడింది. ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడితో తమకు సంబంధం లేదని పేర్కొంది. మరి ఢిల్లీలోని పాక్ రాయబాబరి కార్యాలయంలో కేక్ సంబరాలపై ఆ దేశం స్పందించాల్సి ఉంది. ముష్కరులకు పాక్ పూర్తి మద్దతు ఇస్తోందన్న వాదనకు కేక్ వ్యవహారం పక్కా రుజువుగా నిలిచింది. ఇవన్నీ మరచిపోయి బలూచిస్థాన్ ఘటనలను భారత్‌కు అంటగట్టే ప్రయత్నం చేసి చేతులు కాల్చుకుంది. మనం టెర్రరిస్టుల జాబితా సమర్పించినా, వారు పాక్‌లో తిష్టవేసుకుని వున్నా వారిని మాత్రం అప్పగించడం లేదు. హాఫీజ్ సయీద్ లాంటి ఉగ్రవాదులను దాచిపెడుతోంది. వారికి పాలుపోసి పెంచుతోంది. ఇదంతా ఒక ఎత్తయితే దాడి తరవాత పాక్ నాయకులు చేస్తున్న ప్రకటనలు ఆ దేశ కుత్సితాన్ని బయటపెడుతున్నాయి. దాడులను ఏనాడు పాక్ ఖండించడం లేదు. ఆధారాలు చూపితే చర్యలు తీసుకోవడం లేదు. సరికదా తాజాగా కూడా పాక్ నేతల ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతమించ్చేలా, పాక్ అండదండలతో వ్యవహారం నడిచినట్లుగా కనిపిస్తోంది. నిజానికి మత ప్రాతిపదికన భారత్‌ను చీల్చుకుని ఏర్పడ్డ పాక్ పాలకులు ఏనాడూ నిజాయితీగా లేరు. భారత్‌ను వర్గశత్రువుగా చూపించి పబ్బం గడుపుకోవడం, కాశ్మీర్ బూచి చూపి ప్రజలను వశపర్చుకోవడం తప్ప..ఆ దేశం సర్వ నాశనం అయినా వారికి పట్టింపు లేదు. ఇదంతా నాటి భాతర పాలకులు చేసిన దుర్మార్గపు రాజకీయ క్రీనీడ కారణంగా మనకు సంక్రమించిన రావణకాష్టంగా చెప్పుకోవాలి. దీనికి ఎక్కడో ఓ చోట మందు పెట్టాలి. వ్రణం తీవ్రమయితే కాలు తీసేయాల్సిందే. పాక్ కాల్లూచేతులు విరిచేందుకు వెనకాడరాదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ టెర్రరిస్టుల విషయంలో దాయాది పాక్ దేశ అసలు రంగు ఇప్పుడు బయటపడింది. బయటకు మాత్రం పహల్గాం టెర్రరిస్ట్ దాడితో మాకు సంబంధం లేదని సుద్దాపూస మాటలు మాట్లాడి.. దాడిని ఖండించింది. కానీ పాక్ ఉప ప్రధాని వ్యాఖ్యలతో వారి నిజస్వరూపం బట్టబయలైంది. 28 మంది అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా ఊచకోత కోసిన నరరూప రాక్షసులను పాక్ డిప్యూటీ పీఎం ఇషాక్ దార్ స్వాతంత్ర్య సమరయోధులతో పోల్చాడు. ఆయన వ్యాఖ్యలతో పాక్ వక్రబుద్ధి ప్రపంచదేశాల ముందు మరోసారి తేటతెల్లమైంది. పహల్గాం ఘటనపై ఇషాక్ దార్ ఇస్లామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ జిల్లాలో దాడులు చేసిన వారు స్వాతంత్ర్య సమరయోధులు అని అభివర్ణించారు. భారత్ సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంపైన కూడా తనకు తోచిన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్‌లో 240 మిలియన్ల మందికి సింధు నది నీరు అవసరం. మీరు ఆ ఒప్పందాన్ని ఆపలేరు. ఒకవేళ ఇండస్ ట్రీటీ- రద్దు చేస్తే అది యుద్ధ చర్యకు సమానం అని హెచ్చరించారు.ఆ దేశం కూడా అదే విధమైన ప్రతిచర్యను ఎదుర్కొంటుందని అన్నారు. 28 మందిని మానవత్వం లేకుండా మట్టుబెట్టిన ఉగ్రవాదులను పాక్ ప్రధాని ఏకంగా స్వాతంత్ర సమరయోధులతో పోల్చడంపై భారత ప్రజలు భగ్గుమంటున్నారు. ఇదే పాక్ అసలైన బుద్ధి అని విమర్శిస్తున్నారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. పర్యాటకులను మతం ఆధారంగా పరిశీలించి, అడిగి మరీ ఉగ్రమూకలు విచక్షణరహితంగా కాల్పులు జరిపాయి.ముష్కరుల పాశవిక దాడిలో 26మంది

అమాయక ప్రజలు మృతి చెందగా.. మరికొందరు పర్యాటకులు బుల్లెట్ గాయాలకు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో పహల్గాంలో దాడికి పాల్పడిన ముష్కరుల కోసం భారత దళాలు జమ్మూ కాశ్మీర్‌ను అణువణువునా శోధిస్తున్నారు. అందరూ నిరాయుధులు.. సామాన్యులు..తమను విడిచిపెట్టాలని బతిమలాడినా ఉగ్రమూకలు పట్టించుకోలేదు. తలకు తూపాకీ గురిపెట్టి అత్యంత కర్కశంగా వారిని కడతేర్చారంటే ఎంతటి మత దురహంకారులో అర్థం చేసుకోవాలి. . కశ్మీర్‌లోని బైసరన్ లోయలో జరిగిన ఈ దాడి వెనక లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు సైఫుల్లా..ఉగ్రమూకలను అమాయకుల మీద ఊసిగొల్పారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎల్‌ఈటీకి అనుబంధంగా ఉన్న కరుడుగట్టిక ఉగ్రవాదుల బృందం బైసరన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను మట్టుపెట్టింది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఈ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. వీరికి స్థానిక మిలిటెంట్లు తోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు మరికొందరు పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. పాక్ ప్రభుత్వ మద్దతుతో హాఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సహాయపడి ఉండొచ్చని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎప్పుడైనా టెర్రరిస్టులు పాక్ నుంచే వస్తుంటారు. పాక్ నుంచే శిక్షణ పొందుతారు. పాక్ వారిని ఉసిగొల్పుతుంది. కనుక మనం తీసుకునే చర్యలు ప్రపంచం కూడా హర్షించేలా.. పాక్ నడ్డివిరిచేలా ఉండాలి. పాక్ ఇక జన్మలో కోలుకోకుండా చేయాలి. దెబ్బకొడితే జీవితాతంతం మరచిపోకుండా చేయాలి. అప్పుడే మనకు ఈ ఉగ్రదాడుల బెడద ఉండదు. అయితే ఎంతసేపు ఎవరు దాడిచేస్తారో అన్న అప్రమత్తతో పాటు ఉగ్రవాదుల ఏరివేతలో ఇజ్రాయిల్ సహకారం తీసుకుంటే మంచిది.

# న్యూయార్క్ టైమ్స్ పైత్యం

**పహల్గాం వార్త ప్రజెంటేషన్‌లో తప్పిదం**

**తీవ్రంగా తప్పపట్టిన అమెరికన్ ప్రభుత్వం**

వాషింగ్టన్,ఏప్రిల్25(అక్షరంన్యూస్)

పహల్గాం ఉగ్రదాడిపై అమెరికా పత్రిక న్యూయార్క్ టైమ్స్ కవరేజీని అక్కడి ప్రభుత్వం తీవ్రంగా తప్పుపట్టింది. 'హౌస్ ఫారెన్ అఫైర్స్ కమిటీ- మెజార్టీ' ఎక్స్ హ్యాండిల్‌లో ఈ మేరకు పోస్టు చేసింది. వాస్తవానికి ఆ పత్రిక ప్రచురించిన పహల్గాం ఘటన వార్తలో.. దాడి చేసిన వారిని 'టెర్రరిస్టు'లుగా కాకుండా తప్పుదోవ పట్టించేలా 'మిలిటెంట్లు'గా చిత్రీకరిస్తూ శీర్షికను పెట్టింది. అంతేకాదు వార్తలో కూడా మిలి-టె-ంట్లు-, గన్‌మెన్‌లు అని రాసుకొచ్చింది. అలాగే ఇది ఓ సాధారణ కాల్పుల ఘటనలా రాసింది. ఈ వార్త క్లిప్పింగ్‌ను ఎర్రటి అక్షరాలతో సరిచేసిన 'హౌస్ ఫారెన్ అఫైర్స్ కమిటీ- మెజార్టీ' ఎక్స్‌లో పోస్టు చేసింది. హేయ్ న్యూయార్క్ టైమ్స్. నీకోసం ఈ తప్పు మేము సరిచేశాము. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఇది 'ఉగ్రదాడి'. ఏది ఏమైనప్పటికీ భారత్ లేదా ఇజ్రాయెల్‌లో ఉగ్రవాదం విషయానికి వచ్చేసరికి న్యూయార్క్ టైమ్స్ నిజాలను మాయం చేస్తుందని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఇదిలావుంటేభారత్‌పై అమెరికా విదేశాంగశాఖను ప్రశ్నించి.. ఏదైనా వ్యాఖ్యలు చేయిద్దామని ప్రయత్నించిన పాక్ జర్నలిస్టుకు భంగపాటు ఎదురైంది. దీనికితోడు పహల్గాం దాడి విషయంలో వాషింగ్టన్ న్యూదిల్లీకి ఎంత అండగా ఉందో చెప్పే ఘటన మరొకటి చోటు-చేసుకొంది. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొనడంపై అమెరికా విదేశాంగ ప్రతినిధి టామ్మీ బ్రూస్‌ను ఓ పాక్ జర్నలిస్టు అడిగాడు. దీనికి ఆమె స్పందిస్తూ.. నేను దానిపై ఎటువంటి వ్యాఖ్యలు చేయను. మనం ఇంకో సబ్జెక్టు మాట్లాడుకుందాం. ఇప్పటికే అధ్యక్షుడు ట్రంప్, మంత్రి మార్కో రూబియో మాట్లాడారు. అందుకే ఆ విషయంపై నేను మాట్లాడను. చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తాను. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తాను. ఈ హీనమైన దాడికి పాల్పడిన వారికి శిక్ష పడాలని కోరుకుంటాను అని పేర్కొన్నారు. ఇక ఈ దాడి వెనక పాక్ హస్తం ఉందని భావిస్తున్నారా.. ఉద్రిక్తతలను తగ్గించడానికి ప్రయత్నిస్తారా అన్న ప్రశ్నలకు కూడా ఆమె స్పందించారు. పరిస్థితులు వేగంగా మారుతున్నట్లు మనం చూస్తున్నాం. వాటిని చాలా జాగ్రత్తగా గమనిస్తున్నాం. జమ్మూకశ్మీర్‌పై ఎటువంటి పొజిషన్ తీసుకోలేదని వ్యాఖ్యానించారు. ఈ దాడిపై తన సోషల్ మీడియా ట్రూత్‌లో ట్రంప్ తొలిరోజే పోస్టు చేశారు. కశ్మీర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. తీవ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌కు అమెరికా మద్దతుగా నిలుస్తుంది. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలి. ప్రధాని మోదీ, భారత ప్రజలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని ట్రంప్ పేర్కొన్నారు.

## ఖిలాషాపూర్ లో ఉచిత సమ్మర్ క్యాంపు ప్రారంభం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్),ఏప్రిల్ 25: మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం పూర్వ విద్యార్థుల కార్పస్ ఫండ్ ద్వారా ఖిలాషాపూర్ లో ఏర్పాటు చేసిన ఉచిత సమ్మర్ క్యాంపులను ఎంఇవో రఘునందన్ రెడ్డి. శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 120 మంది విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత సమ్మర్ క్యాంపులో 3వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు డ్రాయింగ్ బేసిక్ ఇంగ్లీష్, దేశభక్తికి సంబంధించిన అంశాలపై, అలాగే 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు తదితర అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సమ్మర్ క్యాంపు వ్యూహకర్త కేశిపెద్ది నరసింహా రాజు, ఉన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారత రవిందర్, ఆలేటి యాదవ రెడ్డి, ఉపాధ్యాయులు ఎస్.శ్రీనివాసులు, నర్సయ్య, పంచాక్షరి, రాజమౌళి. దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు

## తల్లాడ లో బి.ఆర్.ఎస్ పార్టీ దిమ్మె మరియు జెండాను ఆవిష్కరించిన సండ్ర వెంకటవీరయ్య..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 /తల్లాడ (అక్షరంన్యూస్)

ఈ నెల 27వ తేదీన వరంగల్ జిల్లాలో ఎల్కతుర్తి క్రాస్ రోడ్డు లో నిర్వహించే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్ల సందర్భంగా సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలం తల్లాడ లోని నూతనంగా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ దిమ్మె ను, పార్టీ జెండాను తల్లాడ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27 వ తేదీన వరంగల్ జిల్లాలో ఎల్కతుర్తి క్రాస్ రోడ్డు లో నిర్వహించే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభలో తల్లాడ మండల నుండి నాయకులు, కార్యకర్తలు యువత పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరా మోహన్ రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి దగ్గి దేవర వెంకట్ లాల్, తల్లాడ టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జి వి ఆర్, మండల మైనారిటీ నాయకులు షేక్ యూసఫ్,జోనల్ ఛైర్మెన్ లు బద్దం కోటిరెడ్డి, వైరా మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు,కేతినేని చలపతి రావు, వజ్రాల రామిరెడ్డి, తల్లాడ టౌన్ ఉపాధ్యక్షులు సంగసాని శ్రీను, రఘు, కార్యకర్తలు అభిమానులు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారత్ సమ్మిట్ - 2025లో పాల్గొన్నఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్)

ఖమ్మం: హైదరాబాదులోని హైటెక్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ), నోవాటెల్ వేదికగా శుక్రవారం పెట్టుబడులు, న్యాయం, ప్రపంచ శాంతి, అహింస అనే మహత్తర లక్ష్యాలతో ప్రతిష్టాత్మక భారత్ సమ్మిట్ %-% 2025 ఘనంగా ప్రారంభమైనది. ఈ అంతర్జాతీయ సదస్సుకు 100కు పైగా దేశాల నుంచి 450 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. భారత్ సమ్మిట్‌కు విచ్చేసిన వివిధ దేశాల ప్రతినిధులకు తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా అపూర్వ స్వాగతం పలకడం జరిగింది. ఫ్రాటర్నిటీ హాల్లో కొత్త బహుపక్షవాదం (%వాష్ట్రుజూఅఅస్త్ర చీవష వీబశ్రీఅశ్రీఝవత్శుశ్రీఱంఎ%) చర్చవేదికకు మాజీ కేంద్ర మంత్రివర్యులు యం. యం. పల్లంరాజు మెంటర్ గా వ్యవహరించారు. ఈ చర్చలో ముఖ్యంగా అమెరికా, జపాన్, హంగేరి, కెమెరాన్, నెదర్లాండ్ దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ చర్చ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు హెూస్ట్ గా వ్యవహరించారు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి వందన సమర్పణ చేశారు. ఈ చర్చ కార్యక్రమానికి వివిధ దేశాల నుండి 100 మంది పైగా ప్రతినిధులు మరియు ఆశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్ద తండాలో జై బాపు.... జై భీమ్... జై సంవిధన్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 (అక్షరంన్యూస్)జై బాపు... జై భీమ్... జై సంవిధన్ కార్యక్రమం ఈ నెల 26వ తేదీ శనివారం (రేపు) సాయంత్రం ఐదు గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండాలో జరగనుంది. కావున ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నేడు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్ద తండాలో జై బాపు.... జై భీమ్... జై సంవిధన్ జై బాపు... జై భీమ్... జై సంవిధన్ కార్యక్రమం ఈ నెల 26వ తేదీ శనివారం (రేపు) సాయంత్రం ఐదు గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండాలో జరగనుంది. కావున ఖమ్మం రూరల్ మండలం, ఏదులా పురం మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చేయాలని అన్నారు.

## మరోమారు రజనీ సార్‌తో ఫహాద్ స్క్రీన్ షేర్





మలయాళ నటుడే అయినా సౌత్‌లో సూపర్బ్ పాపులారిటీ తెచ్చుకున్నాడు ఫహాద్ ఫాజిల్. 'పార్టీ లేదా పుష్పా' అనే డైలాగ్‌తో తెలుగులో తన ఇమేజ్‌ను మరింత పెంచుకున్నాడు. అలాగే పలువురు స్టార్ హీరోల చిత్రాల్లో నటించి తనదైన యాక్టింగ్‌తో మెస్మరైజ్ చేసిన ఫహాద్.. ఓ క్రేజీ కాంబోను రిపీట్ చేయబోతున్నాడట. ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ 'వేట్టయాన్'లో కీలక పాత్ర పోషించిన ఫహాద్.. మరోసారి రజినీతో స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్టు- తెలుస్తోంది. నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందిస్తున్న 'జైలర్ 2'లో ఓ ఇంపార్టెంట్ రోల్ కోసం ఫహాద్‌ను సంప్రదించగా, తను గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. త్వరలోనే ఈ క్రేజీ కాంబోపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. 'వేట్టయాన్'లో వీరిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలవగా, 'జైలర్ 2' చిత్రంపైనా అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే 'జైలర్'లో అతిథి పాత్రలు పోషించిన మోహన్ లాల్, శివ రాజ్‌కుమార్‌లు ఇందులోనూ కొనసాగుతారా లేదా అనేది తెలియాల్సి ఉంది. సన్ పిక్చర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

## సూర్యతో మరోమారు జతకట్టబోతున్న కీర్తి



కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు-న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్దతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ- నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్ గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోంది
సార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట. సూర్యా 46వ సినిమాగా ఈ చిత్రం రూపొందుతుండగా, ప్రస్తుతం ఈసినిమాకు సబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. 7 ఏళ్ల క్రితం సూర్య, కీర్తి సురేష్ కాంబినేషన్ లో గతంలో ఒక సినిమా వచ్చింది. విగ్నేష్ శివన్ దర్శకత్వంలో వచ్చిన ఓ సినిమాలో వీరిద్దరు జంటగా నటించారు.



కాని ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా వచ్చిన దాదాపు 7 సంవత్సరాల విరామం తర్వాత మళ్ళీ సూర్యతో కలిసి నటిస్తుంది. మరి ఈ చిత్రంతో అయిన అమ్మడి ఫేట్ మారుతుందా చూడాలి.

# సారంగపాణి జాతకం బాగుంది !




యువ కథానాయకుడు ప్రియదర్శి వరుస సినిమాలతో మంచి ఫామ్‌లో ఉన్నారు. సున్నితమైన కథలు, స్వచ్ఛమైన హాస్యానికి పెట్టింది పేరు దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన కామెడీ ఎంటర్‌టైనర్ 'సారంగపాణి జాతకం'. కుటుంబం మొత్తాన్ని థియేటర్‌కి కదిలించేంతగా నవ్వులు ఇందులో పండాయని అంటున్నారు. సారంగపాణి (ప్రియదర్శి) హ్యుందాయ్ కార్ల కంపెనీలో ఓ సేల్స్‌మేన్. రెండేళ్లుగా బెస్ట్ సేల్స్‌మెన్‌గా కొనసాగుతుంటాడు. అదే కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తుంటుంది మైథిలీ (రూప కొడువాయూర్). ఆమె ప్రేమలో ఉన్న సారంగకి చిన్నప్పటి నుంచీ జాతకాలపై నమ్మకం. ఆ రోజు కూడా అద్భుతమైన రోజు అని తెలిశాకే మైథిలీకి తన ప్రేమ విషయం చెప్పాలని ఆఫీస్‌కి బయల్దేరతాడు. మైథిలీయేమో నమ్మకాల్ని పట్టించుకోని ఆధునిక భావాలున్న ఓ యువతి. సారంగ తాను ప్రేమిస్తున్న సంగతిని చెప్పేలోపే మైథిలీ తన మనసులో మాటని చెబుతుంది. దాంతో ఆ ఇద్దరి ప్రేమకథ సుఖాంతమవుతుంది. ఇద్దరికీ వివాహం కూడా నిశ్చయమవుతుంది. ఇంతలో ఓ రోజు పబ్‌లో హస్త సాముద్రికుడైన జిగేశ్వరానంద (అవసరాల శ్రీనివాస్)ని కలుస్తాడు సారంగ. చేయి చూసి భవిష్యత్తులో ఓ మర్డర్ చేస్తావని చెబుతాడు. అసలే జాతకాల్ని అతిగా నమ్మే సారంగ... మర్డర్ భయంతో తన పెళ్లిని వాయిదా వేసుకుంటాడు. జాతకంలో ఎలాగూ ఓ మర్డర్ చేస్తానని ఉంది కాబట్టి... పెళ్లికి ముందే ఆ పనిని పూర్తి చేస్తే తర్వాత తన వైవాహిక జీవితానికి ఏ సమస్యలు రావు కదాని ఓ నిర్ణయానికొస్తాడు. తన చిన్ననాటి మిత్రుడు, తనతోపాటే పనిచేసే చందు (వెన్నెల కిశోర్)తో కలిసి మర్డర్‌కి వ్యూహం పన్నుతారు. వీళ్లు హత్య చేయాలనుకున్న అహోబిల రావు (తనికెళ్ళ భరణి) ఎవరు? అతన్ని హత్య చేశారా లేదా? తదితర విషయాలు సినిమా కథలో భాగంగా వచ్చేవి. కథతో నవ్వించే సినిమాలు తెలుగులో వచ్చి చాలా కాలమైంది. కామెడీ అంటే లాజిక్ లేని సన్నివేశాలు, ద్వంద్వార్థాలతో కూడిన సంభాషణలేనేమో.. అలా కాకుండా ప్రేక్షకుల్ని నవ్వించడం కష్టమేమో అన్నట్టు గా ఈ మధ్య సినిమాలు వస్తున్నాయి. అందుకు భిన్నంగా కథ నుంచే స్వచ్ఛమైన వినోదం పుట్టించే ప్రయత్నం చేశారు. ఇందులోనూ క్రేజీగా వ్యవహరించే పాత్రలు, సిల్లీగా అనిపించే సన్నివేశాలు ఉన్నా అవన్నీ కథలో భాగంగానే వస్తుంటాయి. అతిగా నమ్మడంతో ఎన్ని అనర్థాలో చెప్పే ఈ కథకి దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి మార్క్ రచన ప్రధానబలం. నేపథ్యం కొత్తదేమీ కాకపోయినా, కథ, కథనాలు ఊహాకందినా సినిమాలో హాస్యంపాళ్లు మాత్రం ఎక్కడా తగ్గవు. శ్రీనివాస్ అవసరాల రాకతో సినిమా గమనం మారిపోతుంది. జాతకంలో ఉన్న మర్డర్‌ని పెళ్లికి ముందే చేయాలని ప్రియదర్శి, వెన్నెల కిశోర్ ఓ నిర్ణయానికి వచ్చే సన్నివేశాల నుంచి థియేటర్‌లో అసలు సిసలు సందడి మొదలవుతుంది. అక్కడి నుంచి వీళ్లు హత్య చేసేందుకు ఎంచుకునే వ్యక్తులు, అక్కడ వ్యూహాల్ని అమలు చేసేందుకు పడే పాట్లు-, ఆ సందర్భంలో పండే హాస్యం సినిమాకి హైలైట్. ముఖ్యంగా బామ్మ ఎపిసోడ్ ఆకట్టుకుంటుంది. ద్వితీయార్థంలో హీరోహీరోయిన్ల మధ్య దూరం పెంచి, ఆ నేపథ్యంలో సంఘర్షణని ఆవిష్కరిస్తారేమో అని ఆశించగా, దర్శకుడు మళ్లీ కామెడీ కోణంలోనే కథని మలుపు తిప్పాడు. ప్రియదర్శి, వెన్నెల కిశోర్‌కి వైవా హర్షతోపాటు- మరికొన్ని కొత్త పాత్రలు తోడవడంతో మరిన్ని నవ్వులు పండుతాయి. కథ విశాఖపట్నంలోని హోటల్‌కి చేరాక సన్నివేశాలన్నీ అక్కడక్కడే తిరుగుతుంటాయి. పాత్రలన్నింటినీ ఒక చోటకి చేర్చి నవ్వులు రాబట్టడం, కథని ముగించిన తీరు బాగుంది. దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి తెలుగుదనానికి పెద్దపీట వేస్తారు. ఇందులో అచ్చ తెలుగు సంభాషణలు, ప్రాసలు, పదప్రయోగాలు చాలానే ఉన్నాయి. అదే సమయంలో ఆంగ్ల సంభాషణలు కూడా ఎక్కువగా వినిపిస్తాయి. కొన్నైతే సోషల్ మీడియాని బాగా అనుసరించేవాళ్లకి మాత్రమే అర్థమయ్యేలా ఉంటాయి. ఎక్కడా అసభ్యకరమైన సన్నివేశాలు ఉండవు.




# హిట్-3 పెద్దలకు మాత్రమే




నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన సినిమా హిట్ 3. విడుదలకు సిద్దంగా ఉంది. యంగ్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నానిని ఇప్పటి వరకు చూడని కొత్త యాంగిల్‌లో చూడబోతున్నాం. ఆ మధ్య రిలీజ్ అయిన టీజర్ తో ఇటీవల రిలీజ్ అయిన ట్రైలర్ చుస్తే ఈసారి వైలెన్స్‌కే వణుకు పుట్టించేలా ఉన్నాడు నాని. దసరా, సరిపోదా శనివారం లాంటి మాస్ సినిమాలు చేసినప్పటికీ హిట్ 3తో ఊహించని ఊచకోతకు రెడీ అవుతున్నాడు నాని. కాగా హిట్ 3 వరల్డ్ వైడ్ గా మే 1న రిలీజ్ కానుంది. రిలీజ్ కు వారం మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు మేకర్స్. సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న హిట్ 3 కు సెన్సార్ సభ్యులు ఎ సర్టిఫికెట్ అందించారు. సినిమాలో హింస, రక్తపాతం, వైలెన్స్ ఎక్కువగా ఉందని 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసారు. 13 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న వారికి అనుమతి లేదని చిన్న పిల్లలు ఈ సినిమాకు దూరంగా ఉండాలని సూచించింది. నాని స్వయంగా నటిస్తూ నిర్మిస్తున్న సినిమా కావడంతో ప్రమోషన్స్ ను భారీ ఎత్తున జెట్ స్పీడ్ లో చేస్తున్నాడు నాని. ఈ హిట్ సిరీస్ లోని తోలి రెండు బాగాలు హిట్ కావడంతో పాటు- నేచురల్ స్టార్ మోస్ట్ వాయిలెంట్ గా కనిపిస్తుండడం సినిమాకు గ్రాండ్ ఓపెనింగ్ తీసుకువచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టు-కున్నారు. మరి అంచనాలు హిట్ 3 ఏ మాత్రం అందుకుంటదో మరోక వారం రోజుల్లో తెలుస్తుంది.

## తారక్ నోట.. చైతూ రెస్టరెంట్ స్పెషల్స్



అక్కినేని నాగచైతన్య 'షోయు' పేరుతో ఓ రెస్టరెంట్ నడుపుతున్న సంగతి తెలిసిందే. దీనిని ఉద్దేశించి తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. రుచికరమైన వంటకాలను అందించడమే లక్ష్యమని చైతూ అన్నారు. 'షోయు'ను ఉద్దేశించి ఇటీవల ఎన్టీఆర్ చేసిన వ్యాఖ్యలపై చైతూ స్పందించారు. "దేవర' ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల జపాన్‌కు వెళ్లిన ఎన్టీఆర్.. మా రెస్టరంట్ గురించి అక్కడ మాట్లాడారు. హైదరాబాద్‌లోని 'షోయు'లో జపనీస్ ఫుడ్ దొరుకుతుందని.. జపనీస్ ఫేమస్ ఫుడ్ సుషీ ఇక్కడ చాలా బాగుంటుందని ఆయన చెప్పారు. దానికి సంబంధించిన వీడియో చూసి ఆరోజు నాకెంతో ఆనందంగా అనిపించింది" అని చైతన్య అన్నారు."ప్రీమియం క్లౌడ్ కిచెన్ పెట్టాలని లాక్‌డౌన్‌లో ఆలోచన వచ్చింది. అలా పుట్టిందే మా రెస్టరంట్. ప్రస్తుతం సక్సెస్‌ఫుల్‌గా నడుస్తోంది" అని తెలిపారు. ఈ ఏడాది ప్రారంభంలో 'తండేల్'తో సక్సెస్ అందుకున్నారు నాగచైతన్య. ప్రస్తుతం కార్తిక్ వర్మ దండుతో ఓ సినిమా చేస్తున్నారు. మైథలాజికల్ థ్రిల్లర్ ఈ మూవీగా ఇది సిద్ధం అవుతుంది. భారీ వీఎఫ్ఎక్స్ హంగులతో దీనిని రూపొందించనున్నామని అన్నారు.

# కొందరితో బంధానికి నిర్వచనం ఉండదు

## సమంతతో సినిమా చేస్తానన్న సుధా కొంగర



కొందరితో బంధం బలంగా ఉంటుందని ..దానికి నిర్వచనం ఇవ్వ లేమని ప్రముఖ నటి సమంత అన్నారు.ఒక్క అంశం ఆధారంగా కెరీర్‌ను నిర్ణయించలేమని సమంత అన్నారు. తాజాగా కోలీవుడ్‌లో నిర్వహిం చిన గోల్డెన్ క్వీన్ పురస్కారాల్లో సమంత గోల్డెన్ క్వీన్‌గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అలాగే దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్‌తో తన అనుబంధాన్ని పంచుకున్నారు. నాకు ఆరోగ్యం బాగాలేనప్పుడు రాహుల్ నావెంటే ఉన్నాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ నాతోనే ఉంటూ జాగ్రత్తగా చూసుకున్నాడు. మా అనుబంధానికి పేరు పెట్టలేను. నా స్నేహితుడు, సోదరుడు, కుటుంబ సభ్యుడు, రక్తసంబంధీకుడా అని చెప్పలేనని అన్నారు. అభిమానుల గురించి మాట్లాడుతూ.. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం నా అదృష్టం. లక్‌తో పాటు- నేను పడిన కష్టమే ఈరోజు ఇంతమంది అభిమానానికి కారణం. దేవుడిచ్చిన వరంగా భావిస్తాను. మనం తీసుకునే ఒక్క నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకొని కెరీర్ ఎలా ఉంటు-ందో చెప్పలేం. ఒకవేళ ఎవరైనా అలా డిసైడ్ చేస్తే అది అబద్ధమే అవుతుంది. తెలిసి, తెలియక తీసుకున్న ఎన్నో నిర్ణయాలు కెరీర్‌పై ప్రభావం చూపుతాయని సమంత తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకురాలు సుధ కొంగర మాట్లాడుతూ సమంతపై ప్రశంసల వర్షం కురిపించారు.సమంతకు నేను అభిమానిని. 5 సంవత్సరాలుగా ఆమెను దగ్గర నుంచి చూస్తున్నాను. ఆమె బాధపడినప్పుడు నాకు కన్నీళ్లు వచ్చేవి. సమంతను చూసి ఎంతోమంది అమ్మాయిలు ధైర్యం తెచ్చుకోవాలి. ఆమెతో సినిమా తీయాలని రెండుసార్లు ప్రయత్నించాను. కానీ, కుదరలేదు. ఎప్పటికైనా సమంతతో కచ్చితంగా సినిమా తీస్తాను. ఆమె నటించిన 'ఊ అంటావా..' పాట నాకు చాలా ఇష్టం' అని చెప్పారు. ఈ మాటలకు సమంత స్పందిస్తూ.. తనకు యాక్షన్ ఫిల్మ్ చేయాలనుందని చెప్పారు. కచ్చితంగా యాక్షన్ ఫిల్మ్ చేద్దామని సుధ అన్నారు.

# ప్లేయర్‌కు వేలంలో పాటిన మొత్తాన్ని చెల్లిస్తుంది



ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో కేవలం మ్యాచ్‌లే కాదు ఫ్యాన్స్‌కి ఆసక్తి కలిగించే అంశాలు చాలా ఉంటాయి. ఐపీఎల్ ప్రారంభం కాకముందు నుంచి పూర్తయ్యే వరకు ఈ అప్డేట్‌లు ఫ్యాన్స్‌కి షాక్ ఇస్తుంటాయి. ముఖ్యంగా ప్లేయర్లకు అందించే శాలరీపై చాలా డౌట్స్ ఉంటాయి. వేలంలో ఓ ఆటగాడిని ఫ్రాంచైజీ ఎంతకైతే బిడ్ వేసి కొంటుందో అదే ఆ ప్లేయర్ శాలరీ అవుతుంది. గత మెగా వేలంలో చాలా మంది రికారు స్థాయి ధరలు పలికారు. అత్యధికంగా పంత్ దాదాపు రూ.27 కోట్లు అందుకున్నాడు. అలా వేలంలో రూ.కోట్లు పలికిన కొందరు ప్లేయర్లు ఇప్పటి వరకు కనీసం ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అలానే కొందరు అప్పుడప్పుడు మ్యాచ్‌లకి దూరం అవుతున్నారు. ఓ ప్లేయర్ సీజన్ మొత్తానికి అందుబాటులో ఉన్నాడా? లేదా? అనే దానిపై ఆధారపడి అతడికి జీతం చెల్లిస్తారు. మ్యాచ్‌లు ఆడిన దానితో సంబంధం లేదు. అంటే ప్లేయర్ సీజన్ మొత్తం అందుబాటులో ఉండి, జట్టుతో ట్రావెల్ చెస్తే ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోయినా అతనికి నష్టం లేదు. ఎందుకంటే ఫ్రాంచైజీ రూల్స్ మేరకు సదరు ప్లేయర్?కు వేలంలో పాటిన మొత్తాన్ని ఎలాంటి కటింగ్స్ లేకుండా పూర్తిగా చెల్లిస్తుంది. అయితే గాయం, వ్యక్తిగత కారణాలు లేదా వారి జాతీయ జట్టు అవసరాల కారణంగా సీజన్‌లో కొంత భాగం మాత్రమే ఆటగాడు అందుబాటులో ఉంటే వారికి పూర్తి జీతం అందదు. అంటే పలుమార్లు ఆలస్యంగా లీగ్‌లోకి రావడం లేదా ముందుగా వెళ్లిపోవడం వంటివి జరుగుతాయి. వీరికి అందుబాటులో ఉన్న మ్యాచ్‌ల సంఖ్య లేదా రోజుల సంఖ్య (దీన్ని ప్రో- రేటా పేమెంట్ అంటారు) ఆధారంగా చెల్లిస్తారు. దీనికి ఫిక్స్‌డ్ రిటైనర్ కూడా యాడ్ అవుతుంది. ఇది సాధారణంగా అసలు జీతంలో 10% ఉండవచ్చు. సీజన్‌కి ముందే గాయంతో లీగ్‌కి దూరమైతే ఫ్రాంచైజీ జీతం చెల్లించాల్సిన అవసరం లేదు. ఒకవేళ ఆటగాడు టోర్నమెంట్ సమయంలో గాయపడితే, ఫ్రాంచైజీ మెడికల్ ఖర్చులు భరించాలి. ఆటగాడు సీజన్‌కు అందుబాటులోనే ఉన్నాడు కాబట్టి మొత్తం జీతం అందుతుంది.

# అరుదైన ఘనత ముంగిట ధోనీ..



భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అరుదైన ఘనత ముందు నిలిచాడు. ఐపీఎల్లో భాగంగా శుక్రవారం చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో సీఎస్కే కెప్టెన్ గా వ్యవహరించబోతున్న ధోనీ.. టీ20 కెరీర్ లో అరుదైన మైలురాయిని చేరుకోనున్నాడు. భారత్ తరపున 400 టీ20 మ్యాచ్ లు ఆడిన నాలుగో క్రికెటర్ గా ధోనీ నిలవనున్నాడు. అందరికంటే అధికంగా, రోహిత్ శర్మ (456), దినేశ్ కార్తీక్ (407), విరాట్ కోహ్లీ (407) మాత్రమే ఇప్పటికే ఈ ఘనత సాధించారు. ఓవరాల్ గా 24వ ప్లేయర్ గా ఈ మైలురాయిని ధోనీ చేరుకోబోతున్నాడు. తన కెరీర్ లో టీమిండియా, సీఎస్కే, రైజింగ్ పుణే సూపర్ జెయింట్స్, దేశవాళీ జార్ఖండ్ తరపున వివిధ టీ20 మ్యాచ్ లు ఆడాడు. ఇప్పటివరకు 399 మ్యాచ్ లు ఆడిన ధోనీ 38కిపైగా సగటుతో 7,566 పరుగులు చేశాడు. ఇందులో 28 అర్ధ సెంచరీలు ఉండగా, అత్యధిక స్కోరు 84 నాటౌట్ కావడం విశేషం. అలాగే వికెట్ కీపర్ గా 318 డిస్మిసల్స్ లో పాలు పంచుకోవడం విశేషం. టీమిండియా తరపున ధోనీ దిగ్గజ కెప్టెన్ గా గుర్తింపు పొందాడు. జట్టుకు మూడు ఐసీసీ టైటిల్స్ అందించాడు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్, 2013 చాంపియన్స్ ట్రోఫీ లను అందించి, ఈ ఘనత సాధించిన తొలి భారత కెప్టెన్ గా నిలిచాడు. ఇక టీ20 ఫార్మాట్లో 5 ఐపీఎల్ టైటిల్స్, రెండు చాంపియన్స్ లీగ్ టైటిళ్లను సాధించాడు. 2008 నుంచి 2023 వరకు సుదీర్ఘంగా సీఎస్కే ను నడిపించిన ధోనీ.. మళ్లీ ఈ సీజన్ లో తప్పనిసరి పరిస్థితుల్లో కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరించాడు. దీంతో 43 ఏళ్ల వయసులో కెప్టెన్ గా వ్యవహరించిన ప్లేయర్ గా ఐపీఎల్ రికార్డు నమోదు చేశాడు. ఇక ప్రపంచవ్యాప్తంగా అత్యధిక టీ20లు ఆడిన ప్లేయర్ గా వెస్టిండీస్ గ్రేట్ కీరన్ పొలార్డ్ (695) పేరిట ప్రపంచ రికార్డు ఉంది. అతను ప్రస్తుతం ముంబై ఇండియన్స్ జట్టు మెంటార్ గా సేవలందిస్తున్నాడు. ఆ తర్వాత స్థానంలో విండీస్ కే చెందిన డ్వేన్ బ్రావో (582), పాకిస్థాన్ ప్లేయర్ షోయబ్ మాలిక్ 9557) పేరు ఉంది. ఇక శుక్రవారం మ్యాచ్ అటు ఎస్ఆర్ హెచ్, ఇటు సీఎస్కేలకు కీలకమైనది కావడం విశేషం. ఈ మ్యాచ్ లో ఓడిన జట్టు దాదాపుగా ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించినట్లే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక చేపాక్ లో ఈ మ్యాచ్ జరుగుతుండటం, ఇక్కడ సన్ రైజర్స్ ఎప్పుడూ గెలిచిన రికార్డు లేకపోవడంతో ఈ మ్యాచ్ లో విజయంపై సీఎస్కే ధీమాగా ఉంది.

# ఆర్సీబీకి సొంతగడ్డపై ఫస్ట్ విక్టరీ



రాజస్థాన్ కు మరోసారి నిరాశ ఎదురైంది. వరుసగా మూడో మ్యాచ్ లోనూ చేతిలోకి వచ్చిన మ్యాచ్ ను, ఒత్తిడికి తట్టుకోలేక ప్రత్యర్థికి అప్పగించింది. దీంతో టోర్నీలో ఏడో పరాజయంతో దాదాపు గా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించినట్లే. గురువారం రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో 11 పరుగులతో ఓడిపోయింది. దీంతో సొంతగడ్డ చిన్నస్వామి స్టేడియంలో ఈ సీజన్ లో ఆర్సీబీ తొలి విజయాన్ని నమోదు చేసింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 205 పరుగులు చేసింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (42 బంతుల్లో 70, 8 ఫోర్లు, 2 సిక్సర్లు) స్టన్నింగ్ ఫిఫ్టీతో సత్తా చాటాడు. సందీప్ శర్మకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనలో రాయల్స్ ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 194 పరుగులు చేసింది. విధ్వంసక ఓపెనర్ యశస్వి జైస్వాల్ సూపర్బ్ హిట్టింగ్ (19 బంతుల్లో 49, 7 ఫోర్లు, 3 సిక్సర్లు) తో దడదడలాడించాడు. జోష్ హేజిల్ వుడ్ కు నాలుగు వికెట్లు దక్కాయి. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీకి మాజీ కెప్టెన్ కోహ్లీ చక్కని ఆరంభాన్ని అందించాడు. ముఖ్యంగా మరో ఓపెనర్ ఫిల్ సాల్ట్ (26) తో కలిసి శుభారంభాన్ని అందించాడు. ఓ వైపు సాల్ట్ ఆచితూచి ఆడగా, కోహ్లీ మాత్రం సూపర్ టచ్ లో కనిపించి, బౌండరీలు బాదాడు. దీంతో తొలి వికెట్ కు 40 బంతుల్లోనే 61 పరుగుల తుఫాన్ స్టార్ట్ వచ్చింది. ఆ తర్వాత దేవదత్ పడిక్కల్ (27 బంతుల్లో 50, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) తో కలిసి కోహ్లీ జట్టును ముందుకు నడిపించాడు.



వీరిద్దరూ గేర్లు మార్చడంతో స్కోరు బోర్డు వేగంగా పరుగులెత్తింది. పర్యాటక బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని దూకుడుగా ఆడి, రెండో వికెట్ కు కీలకమైన 95 పరుగులు జోడించారు. ఈ క్రమంలో 32 బంతుల్లో కోహ్లీ ఫిఫ్టీ చేసుకోగా, 26 బంతుల్లోనే పడిక్కల్ అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత వేగంగా ఆడే క్రమంలో కోహ్లీ ఔట్ కాగా, తర్వాతి ఓవర్లో పడిక్కల్ పెవిలియన్ కు చేరాడు. ఈ దశలో ముందుగా బ్యాటింగ్ కు దిగిన టిమ్ డేవిడ్ (23), జితేశ్ శర్మ (20 నాటౌట్) ధనాధన్ ఆటతీరుతో సత్తా చాటడంతో ఆర్సీబీ 200ల పరుగుల మార్కును దాటింది. అనుకున్నదానికంటే ఓ 25 పరుగుల వరకు అదనంగా ఇచ్చిన రాయల్స్.. బ్యాటింగ్ లో మాత్రం దూకుడు మంత్రంగా బరిలోకి దిగింది. వచ్చిన బ్యాటర్లు వచ్చినట్లు బౌండరీలు బాదడమే టార్గెట్ గా పెట్టుకున్నారు. ఆరంభంలో వైభవ్ సూర్యవంశీ (16)తో కలిసి జైస్వాల్ వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. వీరిద్దరూ బౌండరీలు బాదడంతో తొలి వికెట్ కు 52 పరుగుల భాగస్వామ్యం నమోదైంది. ఈ దశలో స్లో బాల్ తో వైభవ్ ను భువనేశ్వర్ కుమార్ బోల్తా కొట్టించాడు. మరో ఎండ్ లో ఏమాత్రం తగ్గని జైస్వాల్ పది బౌండరీలతో దూకుడుగా ఆడాడు. అయితే ఫిఫ్టీకి ఒక్క పరుగు దూరంలో తను ఔటయ్యాడు. ఈ తర్వాత నితీశ్ రాణా (28), కెప్టెన్ రియాన్ పరాగ్ (22) తమకు దక్కిన శుభారంభాలను సద్వినియోగం చేసుకోలేదు. ఓ ఎండ్ లో ధ్రువ్ జురెల్ (47) రెచ్చిపోయినా, షిమ్రాన్ హిట్ మెయర్ (11) మరోసారి విఫలమయ్యాడు. షరామామూలుగానే చివరి ఓవర్లో చోక్ చేసిన రాయల్స్.. టోర్నీలో ఏడో పరజయాన్ని మూటగట్టుకుంది. దీంతో 6వ విజయం సాధించిన ఆర్సీబీ.. పట్టికలో టాప్-3కి చేరుకుంది. మిగతా బౌలర్లలో క్రునాల్ పాండ్యా కి రెండు వికెట్లు దక్కాయి.

# ఎట్టకేలకు హైదరాబాద్‌కో గెలుపు

- 5 వికెట్ల తేడాతో చెన్నై ఓటమి
- 4 వికెట్లతో చెలరేగిన హర్షల్ పటేల్
- నేడు కోల్‌కతాతో పంజాబ్ 'ఢీ

చెన్నై, ఏప్రిల్ 25: ఐపీఎల్ 18వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మూడో విజయాన్ని అందుకుంది. శుక్రవారం చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 5 వికెట్ల తేడాతో విజయాన్ని నమోదు చేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ 19.5 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌటైంది. డెవాల్డ్ బ్రెవిస్ (42) టాప్ స్కోరర్‌గా నిలవగా.. ఆయుశ్ మాత్రే (30) పర్వాలేదనిపించాడు. హైదరాబాద్ బౌలర్లలో హర్షల్ పటేల్ 4 వికెట్లతో చెలరేగగా.. కమిన్స్, ఉనాద్కట్ చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం ఛేదనలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 18.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 155 పరుగులు చేసి గెలుపొందింది. ఇషాన్ కిషన్ (44) రాణించగా.. ఆఖర్లో కమిందు మెండిస్ (32 నాటౌట్), నితీశ్ కుమార్ (19 నాటౌట్) జట్టును విజయతీరాలకు చేర్చారు. చెన్నై బౌలర్లలో నూర్ అహ్మద్ 2 వికెట్లు తీయగా.. ఖలీల్ అహ్మద్, అన్షుల్, జడేజా తలా ఒక వికెట్ తీశారు. ఈ సీజన్‌లో హైదరాబాద్‌కు 9 మ్యాచ్‌ల్లో మూడో విజయం కాగా.. చెపాక్ స్టేడియంలో ఇదే తొలి గెలుపు కావడం విశేషం. బౌలింగ్‌లో అదరగొట్టిన హర్షల్ పటేల్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' సొంతం చేసుకున్నాడు. నేడు జరగనున్న మ్యాచ్‌లో కోల్‌కతాతో పంజాబ్ కింగ్స్ తలపడనుంది.



స్కోరు వివరాలు:చెన్నై సూపర్ కింగ్స్: (19.5 ఓవర్లలో 154 ఆలౌట్, డెవాల్డ్ బ్రెవిస్ 42బీ హర్షల్ పటేల్ 4/28),సన్‌రైజర్స్ హైదరాబాద్: (18.4 ఓవర్లలో 155/5, ఇషాన్ కిషన్ 44బీ నూర్ అహ్మద్ 2/42).

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609